ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి



రాజమండ్రి లోక్‌సభలో త్రిముఖమే

- దూకుడుగా కూటమి అభ్యర్థి
- ఓటర్లకు వీయని ఫ్యాను గాలి
- పురందేశ్వరికి బ్రహ్మరథం
- పాత పరిచయాలతో గిడుగు పయనం
- అనుభవలేమితో డాక్టర్ గూడూరి
- రసవత్తరంగా మారిన వ్యూహాలు



(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)

చారిత్రక రాజమహేంద్రవరం లోక్‌సభ ఎన్నికలు రసవత్తరంగా మారాయి. ఇక్కడి నుంచి కూటమి అభ్యర్థిగా ఎన్‌టీఆర్ కుమార్తె, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి బరిలో ఉండడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పోటీని రెట్టింపుచేసింది.. ఈనెల 13న జరగనున్న పోలింగ్‌లో తమ అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి లోక్‌సభకు మొత్తం 12 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. అయితే ప్రధాన పోటీ త్రిముఖమే. మొత్తం 12 మంది పోటీలో ఉన్నారు. ప్రధాన పోటీ మాత్రం టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి అభ్యర్థి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, వైసీపీ నుంచి రాజకీయాలకు కొత్త అయిన డా.గూడూరి శ్రీనివాస్, కాంగ్రెస్ అభ్యర్థిగా పీసీసీ మాజీ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్సీ గిడుగు రుద్రరాజు పోటీలో ఉన్నారు. రాజమహేంద్రవరం పార్లమెంట్ పరిధిలో ఏడు నియోజకవర్గాలు ఉన్నాయి. జిల్లాలో ఓటర్ల సంఖ్య 16,23,149 మంది ఉన్నారు. పురుషులు 7,92,317 మంది, మహిళలు 8,30,735 , థర్డ్ జెండర్ 97 మంది ఉన్నారు. రాజమహేంద్రవరం రూరల్ అత్యధిక ఓటర్లు, కొవ్వూరులో తక్కువ ఓటర్లు ఉన్నారు. జిల్లాలో పురుషులకంటే మహిళలే ఓటర్లు 38,418 మంది ఎక్కువగా ఉన్నారు. అన్ని నియోజకవర్గాలలోనూ మహిళలే ఎక్కువ. కూటమి అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరి ఎన్టీఆర్ కుమార్తె కావడం వల్ల ఆమెకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు.బుధవారం రాత్రి కడియంలో జరిగిన సంఘటనే దీనికి ఉదాహరణ. స్థానిక ఎన్‌టీఆర్ అభిమానులు ఆమెకు బెల్లంతో తులాభారం వేశారు. మూడు పార్టీలు కలిసి కూటమిగా పోటీ చేస్తుండడం వల్ల పురందేశ్వరి బలం బాగా పెరిగినట్టు రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. అధికార వైసీపీ మీద, ముఖ్యంగా సీఎం జగన్ వైఖరి పట్ల అన్ని వర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఇవన్నీ కూటమి అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరికి కలిసి వచ్చే అంశాలు. ఆమె ఇక్కడ ఎంపీగా గెలిస్తే కేంద్రం సహకారంతో బాగా అభివృద్ధి చేస్తారనే ప్రచారం ఉంది. ఇక వైసీపీ అభ్యర్థి గూడూరి శ్రీనివాస్ రాజకీయాలకు కొత్త. కొన్ని నెలల కిందటే ఆయన రాజకీయాల్లోకి వచ్చారు. మంచి డాక్టరే కావొచ్చు. కానీ రాజకీయ ఎత్తులు, వ్యూహాలు, ప్రజలను ఆకట్టుకునే విధానంలో వెనుకబడి ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది. పైగా చాలా చోట్ల వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థులు తమ ప్రచారంలో ఎంపీ అభ్యర్థి గురించి పెద్దగా ప్రచారం చేయడం లేదు. రాష్ట్ర విభజన తర్వాత ఉనికి కోల్పోయిన కాంగ్రెస్ మళ్లీ పుంజుకోవడానికి ప్రయత్నాలు చేస్తుంది.దీనిలో భాగంగానే పూర్తి స్థాయిలో అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీ బరిలో నిలిపింది. రాజమహేంద్రవరం లోక్‌సభకు పీసీసీ మాజీ ప్రెసిడెంట్ గిడుగు రుద్రరాజు పోటీలో ఉన్నారు.ఒక వ్యూహం ప్రకారం ఆయన కాంగ్రెస్ సంప్రదాయ ఓటర్లపై దృష్టి పెట్టారు. ప్రజలను ఆక ట్టుకుంటున్నారు.అంతేకాక జగన్ చెల్లెలు వైఎస్ షర్మిలారెడ్డి జగన్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్ పగ్గాలు చేపట్టిన సంగతి తెలిసిందే.ఆమె ప్రభావం కనిపిస్తోంది.ఆమె మూడు రోజుల కిందట ఇక్కడ రోడ్ షో కూడా చేశారు.వీరిద్దరూ కలసి వైసీపీ ఓట్లకు గండికొట్టే పరిస్థితులు కనిపిస్తున్నా యి. వాటికి తోడు వామ పక్షాల మద్దతు ఉంది.

గత ఎన్నికల తీరు ఇలా..

తెలుగుదేశం పార్టీ ఏర్పడిన తర్వాత 1984 నుంచి 2019 వరకూ జరిగిన పది లోక్‌సభ ఎన్నికలలో టీడీపీ మూడు సార్లు, బీజేపీ రెండు సార్లు, కాంగ్రెస్ నాలుగు సార్లు, వైసీపీ ఒకసారి గెలిచింది. మొత్తం 10 ఎన్నికల్లో టీడీపీ -బీజేపీలు 5 సార్లు, కాంగ్రెస్, వైసీపీలు 5 సార్లు గెలిచాయి. ఈ సారి 11వ సారి జరిగే ఈ ఎన్నికల్లో టీడీపీ -జనసేన-బీజేపీ కూటమిగా పోటీ చేస్తుండగా, వైసీపీ ఒంటరిగా పోటీ చేస్తుంది. కాంగ్రెస్, వామపక్షాల సహ కారంతో పోటీ చేస్తోంది.మూడు పార్టీలు కూటమిగా ఏర్పడి పోటీ చేస్తుండడంతో అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరికి బలం పెరిగినట్టు అయింది.

అభ్యర్థులు వీరే..

అభ్యర్థి	పార్టీ	గుర్తు
దగ్గుబాటి పురందేశ్వరి	బీజేపీ	కమలం
గూడూరి శ్రీనివాస్	వైసీపీ	ఫ్యాన్
గిడుగు రుద్రరాజు	కాంగ్రెస్	హస్తం
పి.గణేశ్వరరావు	బీఎస్పీ	ఏనుగు
బి.బలరామకృష్ణ	ఎన్‌సీపీ	బకెట్
మేడా శ్రీనివాసరావు	ఆర్‌పీసీ	సిలిండర్
ఎన్.మోహనరావు	జేబీఎన్‌పీ	టార్చ్
జల్లి బాలనవీన	స్వతంత్ర	టెలిఫోన్
బీవీఎస్ఆర్ మూర్తి	స్వతంత్ర	బ్యాట్స్‌మెన్
కె.భానుచందర్	స్వతంత్ర	క్యాలిఫ్లవర్
ఎం. రత్నారావు	స్వతంత్ర	గరాటు
ఎస్.రాఘవేంద్రరావు	స్వతంత్ర	సీసీకెమెరా

1646 పింఛన్లు ఏమయ్యాయి?



రాజమహేంద్రవరంలో ఓ సచివాలయానికి పింఛన్ల కోసం వచ్చిన లబ్ధిదారులు

రాజమహేంద్రవరం మే2 (ఆంధ్రజ్యోతి): తూర్పు గోదావరి జిల్లాలో సామాజిక భద్రతా పింఛన్లతో వైసీపీ ప్రభుత్వం చెలగాటం ఆడుతోంది. పింఛను సొమ్ము కొంత పెంచామని చెబుతూ లబ్ధిదారుల్లో కోత పెడుతోంది. ఏదొక సాకుతో లబ్ధిదారుల సంఖ్యను తగ్గిస్తోంది. గత నెల తూర్పుగోదావరిలో 2,44,730 మంది పింఛను లబ్ధిదారులు ఉండగా ఈనెల ఆ సంఖ్య 2,43,084కి తగ్గించారు. 1,646 పింఛన్లను కోసేశారు. ఇక గురువారం పింఛనుదారులు బ్యాంకుల వద్ద పడినపాట్లు అన్నీఇన్నీ కావు. రాజమహేంద్రవరానికి చెందిన దార్ల సాయిలక్ష్మి గండేపల్లిలోని కూతురు ఇంటి వద్ద ఉంటున్నారు. బ్యాంకు అకౌంటు ఇక్కడ ఉంది. దీంతో పింఛనుకోసం ఆమె గురువారం ఉదయం బ్యాంకు వద్దకు రాగా ఆమె ఖాతా యాక్టివ్‌లో లేదు. దీంతో మళ్లీ అప్లికేషన్‌ని వేరొకరితో నింపించి బ్యాంకులో ఇచ్చారు. తీరా ఆమెకు సెల్‌ఫోన్ లేకపోవడంతో సమస్య మొదటికొచ్చింది.

నగరంలో నానా పాట్లు

రాజమహేంద్రవరం సిటీ, మే2 : రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ పరిధిలో 27,700 మంది పింఛనుదార్లు ఉన్నారు. వారందరికీ రూ.8,87,16,000 ప్రతినెల పింఛన్లు పంపిణీ చేస్తున్నారు. గురువారం 16 వేల 500 మందికి బ్యాంక్ ఖాతాల్లో మొత్తం రూ.2 కోట్ల 72 లక్షల నగదు జమచేశారు. అయితే చాలామందికి బ్యాంకు ఖాతాలు మనుగడలో లేకపోవడంతో నానా పాట్లు పడ్డారు. మిగిలిన పింఛనుదారులకు రాజమహేంద్రవరం నగరంలో 95 సచివాలయాల ద్వారా పంపిణీ చేపడుతున్నారు. వీరంతా ఎండలో వచ్చి తీసుకోవాల్సిన పరిస్థితి. గురువారం సచివాలయాల ద్వారా 11 వేల 200 మందికి రూ.6,51,16,000 నగదు పంపిణీ చేశారు.

ఎండలో... బ్యాంకుల వద్ద క్యూ

సీతానగరం/గోపాలపురం/తాళ్లపూడి/దేవరపల్లి, మే2: వైసీపీ ప్రభుత్వం పింఛనుదారులను రాజకీయావసరాల కోసం వాడుకునే ప్రయత్నం చేస్తోంది. మండుటెండల్లో రోడ్ల మీద, బ్యాంకుల చుట్టూ తిప్పుతోంది. ప్రతినెల ఒకటో తేదీన ఇవ్వాల్సిన పింఛన్లు ఈసారి రెండో తేదీన బ్యాంకు అకౌంట్లలో వేసింది. దీంతో పింఛనుదార్లు తమ ఖాతాలోంచి నగదు తీసుకునే క్రమంలో ఎన్నో పాట్లు పడ్డారు. ఉదయం బ్యాంకుకు వెళితే సాయంత్రం నాలుగు అయినా పింఛన్లు అందని పరిస్థితి ఎదురైంది. సీతానగరంలో 381 మందికి మాత్రం ఇంటింటికి వెళ్లి పంచాయతీ సిబ్బంది పింఛన్లు పంపిణీ చేశారు. ప్రతి గ్రామంలో కొందరు దివ్యాంగులు, వయోవృద్ధులకు ఇంటింటికి పంపిణీ చేశారు. గోపాలపురం మండలంలో కొందరికి బ్యాంకు ఖాతాలు మనుగడలో లేకపోవడంతో పింఛన్ ఏమైందో తెలియక ఆందోళన చెందారు. తాళ్లపూడి మండలంలోనూ దాదాపు ఇదే పరిస్థితి. బ్యాంక్ ఖాతాలు పునరుద్ధరణ చేసుకోవాలని, ఆధార్ లింక్ చేసుకోవాలంటూ బ్యాంకు అధికారులు చెప్పడంతో వృద్ధులంతా ఇబ్బందులుపడ్డారు. దేవరపల్లి మండలంలో పింఛన్ల కోసం పింఛనుదారులంతా బ్యాంకుల వద్ద క్యూకట్టారు. ఆయా బ్యాంకుల్లో కనీస సౌకర్యాలు మంచినీరు, టెంట్లు, కుర్చీలు వేయకపోవడంతో అన్ని బ్యాంకుల వద్ద పింఛన్‌దారులు అధిక సంఖ్యలో బారులతీరి ఉండడంతో మండుటెండలో అల్లాడిపోయారు.

పింఛన్.. కష్టాలు
పెంచెన్



సొమ్మసిల్లి పడిపోయిన వృద్ధురాలు



బ్యాంక్ వద్ద వృద్ధుల వెయిటింగ్

నగదు తీసుకునేందుకు వెళితే షాక్‌లు

నగదు తీసుకునేందుకు బ్యాంకులకు వెళ్లిన వృద్ధులు, మహిళలకు షాక్‌లు మీద షాక్‌లు తగిలాయి. లబ్ధిదారులకు సంబంధించి ఆయా బ్యాంకుల్లో ఉన్న ఖాతాల్లో సుమారు 50 శాతం వరకూ మనుగడలో లేనట్టు (ఇన్‌యాక్టివ్)గా బ్యాంకు సిబ్బంది చెబుతున్నారు. తిరిగి యాక్టివ్ చేయించుకునేందుకు రెండు ఫొటోలు, ఆధార్ కార్డు జిరాక్స్, పాన్‌కార్డు జిరాక్స్ తీసుకురావాలని వారు సూచిస్తున్నారు. లబ్ధిదారుల్లో 90 శాతం మందికి పాన్‌కార్డు ఉండదు. అటువంటి వారు తమకు లేదని చెప్పడంతో మిగిలిన పత్రాలు తీసుకురావాలని సూచిస్తున్నారు. మరోవైపు మే నెలకు పడిన పింఛన్ సొమ్ము రూ.3 వేలు డ్రా చేసుకునేందుకు ఫారాలు నింపి ఇచ్చిన వారికి మీ ఖాతా లో అంత నగదు లేదని, మీరు బ్యాంకు ఖాతా వాడనందున, కనీస నగదు లేకపోవడంతో చార్జీలు, రుసుములు పేరిట సొమ్ములు కట్ అయ్యాయని బ్యాంకు సిబ్బంది చెబుతుండడంతో ఆ సొమ్ముపైనే ఆధారపడిన లబ్ధిదారులు కన్నీటి పర్యంతమవుతున్నారు.

మండుటెండలో వడగాడ్పులు తట్టుకుంటూ కిలోమీటర్ల కొద్దీ ప్రయాణం, బ్యాంకుల వద్ద తమ వంతు వచ్చేవరకూ పడిగాపులు, మీ ఖాతాలు మనుగడలో లేవు, ఈ పత్రాలు తెస్తే ఆన్‌లైన్ చేసి అప్పుడు డబ్బులు ఇస్తామంటూ సిబ్బంది సమాధానం. మరికొందరికి మీ అకౌంట్‌లో పడిన సొమ్ముల్లో చార్జీలు, బ్యాంకు రుసుములు పోగా ఇంతే మిగిలింది అంటూ చెబుతుండడంతో లబ్ధిదారులకు ఏమీ అర్థంకాని పరిస్థితి. ఇంటింటికి పింఛన్లు ఇవ్వకుండా తమను తీవ్ర అగచాట్లకు గురిచేస్తున్నారంటూ వైసీపీ ప్రభుత్వ తీరుపై లబ్ధిదారుల ఆవేదన.. ఇవీ గురువారం ఉమ్మడి జిల్లాల్లో కనిపించిన దృశ్యాలు.

పండుటాకులపై జగన్ పగ

- వైసీపీ ఓటు అరాజకీయం
- బ్యాంకుల వద్ద ప్రత్యక్ష నరకం
- వృద్ధులు, దివ్యాంగుల ఆపసోపాలు
- సగం మంది ఖాతాలు ఇన్‌యాక్టివ్
- పింఛను సొమ్ములో చార్జీల పేరిట కోత
- వలంటీర్లతో తెర వెనుక రాజకీయం

(పిఠాపురం)

ఎన్నికల వేళ వైసీపీ సర్కారు తెరతీసిన కొత్త డ్రామా పింఛను లబ్ధిదారులకు ప్రత్యక్ష నరకాన్ని చూపిస్తోంది. వలంటీర్ల ద్వారా ఇంటింటికీ పింఛన్ పంపిణీ చేయడం ద్వారా రాజకీయ లబ్ధి పొందాలనుకున్న జగన్ సర్కారుకు ఇది వరకే ఎన్నికల కమిషన్ షాక్ ఇచ్చింది. పంపిణీ బాధ్యతల నుంచి వలంటీర్లను తప్పించడంతో టీడీపీ, జనసేన పార్టీల కారణంగానే మీకు ఇంటింటికీ పింఛన్లు తెచ్చి ఇవ్వలేకపోతున్నామనే ప్రచారానికి ఏప్రిల్ నెలలో జగన్ సర్కారు, వైసీపీ నేతలు తెరలేపారు. సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటింటికీ పంపిణీ చేసే అవకాశం ఉన్నా ఆ విధంగా చేయకుండా గత నెలలో అందరినీ సచివాలయాలకు రమ్మని అక్కడ పంపిణీ చేపట్టారు. దీంతో వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ నెలలో ఈసీ సూచనలంటూ బ్యాంకు ఖాతాలకు నగదు జమచేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం లబ్ధిదారులను అగచాట్లకు గురిచేసింది. ఇప్పుడు మండుటెండలో చెమటలు కారుస్తూ లబ్ధిదారులు బ్యాంకుల వద్ద పడిగాపులు పడుతున్నారు. దీనికి టీడీపీ, జనసేన నాయకులే కారణమని చెప్పడం ద్వారా లబ్ధిపొందే ప్రయత్నాలు చేస్తున్నారు. గత నెలలో వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు పడ్డ ఇబ్బందులు చూసిన తర్వాతైనా ప్రభుత్వంలో కదలిక వచ్చి ఇంటింటికీ పంపిణీ చేస్తారని భావించినా ఓట్ల రాజకీయం మరోలా ఆలోచింపజేసిందనే విమర్శలున్నాయి.

కనీస ఏర్పాట్లు కరవు

పింఛను సొమ్ము తీసుకునేందుకు బ్యాంకుల వద్దకు భారీగా లబ్ధిదారులు తరలివస్తారని తెలిసినా కనీస ఏర్పాట్లు చేయకపోవడంతో వృద్ధులు, మహి ళలు బ్యాంకుల వద్ద మండుటెండలోనే పడిగాపులు పడ్డారు. పలువురు వడదెబ్బకు గురయ్యారు. వడగాడ్పులు వీస్తాయని, బయటకు రావొద్దని వాతావరణ శాఖ స్పష్టమైన హెచ్చరికలు జారీ చేయడంతో పాటు కలెక్టరు ప్రకటన జారీ చేసినా వృద్ధులను ఇలా మండుటెండలో తిప్పుతారా అని పలువురు మండిపడుతున్నారు. వారికి ఏమైనా అయితే బాధ్యత ఎవరిదని అంటున్నారు. మరోవైపు పలువురికి బ్యాంకు ఖాతాలు ఉన్నా సొమ్ములు జమకాలేదు. దీనికి ఎన్‌సీపీఐ (నేషనల్ పేమెంట్ పోర్టల్)తో ఆధార్ అనుసంధానం కాకపోవడం కారణమని బ్యాంకు సిబ్బంది చెబుతున్నారు. ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకువచ్చి బయోమెట్రిక్ వేయాలని సూచిస్తున్నారు. బ్యాంకుల వద్ద ఎలా నగదు డ్రా చేయాలి, ఉన్న ఇబ్బందులు, ఏయే పత్రాలు తీసుకురావాలి తదితర సమాచారాన్ని అందించేందుకు బ్యాంకు సిబ్బంది సతమతమయ్యారు. ఇక్కడ సచివాలయాల సిబ్బందిని అందుబాటులో ఉంచితే లబ్ధిదారులకు ఉపయోగకరంగా ఉండేదని పలువురు అభిప్రాయపడుతున్నారు.



ఇక్కడా రాజకీయమే

బుధవారం బ్యాంకులకు వచ్చి సొమ్ములు తీసుకోకుంటే వెనక్కిపోతాయని వలంటీర్లు (ప్రస్తుతం విధుల్లో ఉన్నవారు, రాజీనామా చేసిన వారు) చెప్పడంతో లబ్ధిదారులంతా ఒకేసారి బ్యాంకులకు వచ్చినట్టు చెబుతున్నారు. టీడీపీ, జనసేన పార్టీల కారణంగానే మీకు ఈ పరిస్థితి వచ్చిందంటూ వారు లబ్ధిదారుల వద్దకు వెళ్లి చెబుతున్నట్టు ఆరోపణలున్నాయి. కొన్ని మండలాల్లో నేరుగానే ఈ విధంగా ప్రచారం సాగించినట్టు సమాచారం. లబ్ధిదారుల అగచాట్లకు ప్రభుత్వ నిర్ణయం కారణం కాగా... దానికి టీడీపీ, జనసేనలను బాధ్యులను చేయడంపై ప్రతిపక్ష నేతలు మండిపడుతున్నారు. ఇలా ప్రచారాలు చేసిన వలంటీర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

గత నెల సాఫీగా.. ఈ నెల కుట్రతో..

(రాజమహేంద్రవరం-ఆంధ్రజ్యోతి)

మొన్నటి వరకు టార్గెట్ టీడీపీ.. ఇప్పుడు కూటమి.. ఇదే వైసీపీ పాలకులు అధికార దండం పట్టుకున్న నాటి నుంచీ సాగుతున్న రాజకీయ కక్ష కథా చిత్రమ్. రాజకీయ జగన్మాయా నాటకమ్. ఏదేమైనా టీడీపీపై బురదజల్లడం ఒకటే అంతిమంగా జగన్ లక్ష్యం. ఈ జాడ్యం చివరికి పింఛను తీసుకునే అవ్వాతాతల్నీ వదల్లేదు. ప్రభుత్వ పథకాల పంపిణీకి వలంటీర్లను ఎన్నికల సంఘం దూరం పెట్టిన విషయం తెలిసిందే. దీంతో మార్చి నెల పింఛన్లను గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది ద్వారా పంపిణీ చేశారు. ఇది సునాయాసంగా రెండ్రోజుల్లో పూర్తయింది. కానీ ఈ నెల పింఛను విషయంలో ప్రభుత్వం కుట్రపూరిత నిర్ణయం తీసుకుందనడంలో సందేహం లేదు. ఈ నెల సామాజిక భద్రత పింఛన్లను బ్యాంకుల ఖాతాల్లో జమచేస్తామని పాలకులు చెప్పారు. మార్చి, ఏప్రిల్ (మే 1 నుంచి పంపిణీ) నెల పింఛన్ల నడుమ నెల సమయం ఉంది. ఈలోపు పింఛను లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలపై కసరత్తు జరగలేదు. ఎన్ని ఖాతాలు ఆధార్‌కి అనుసంధానమై ఉన్నాయి?, ఎన్ని ఖాతాలు మూసేశారు, ఎన్ని ఖాతాల్లో లావాదేవీలు ఆగిపోయాయి. ఎన్ని సవ్యంగా పనిచేస్తున్నాయనే అంశాలను పట్టించు కోలేదు. ఐదేళ్లు బటన్ నొక్కుడు పరిపాలన సాగించిన జగన్‌కి ఆ విషయాలన్నీ తెలుసు. కానీ ముసలి ప్రాణాలతో చెలగాటమాడి ఆ పాపాన్ని బురదగా మార్చి టీడీపీపై చల్లి ఎన్నికల్లో లబ్ధి పొందాలనే కుట్రతోనే ఉద్దేశపూర్వకంగానే పింఛను లబ్ధిదారులను ఎండలో ఉక్కిరిబిక్కిరి చేసినట్టు పరిస్థితులు రుజువు చేస్తున్నాయి. ఈ కుట్రలో భాగంగా గత నెల కొందరు ప్రాణాలు కోల్పోయినా జగన్‌కి పట్టలేదు. ఇప్పటికే ఈ కుట్రను అర్థం చేసుకున్న లబ్ధిదారులు ఓటుతో సమాధానం చెప్పడానికి సిద్ధమవుతున్నారు.

నెట్ సెంటర్లకు కాసుల పంట

ఆత్రేయపురం: జాతీయ బ్యాంకుల వద్ద వృద్ధులు, పింఛన్ల నగదుకు గురువారం ఉదయం పడిగాపులు పడ్డారు. గంటల తరబడి వేచి ఉండి ఇబ్బందులుపడ్డారు. ఆధార్ లింక్, బ్యాంకు అకౌంట్ ఉన్న వారికి ఖాతాల్లో నగదు జమైంది. కానీ కొన్ని ఖాతాల్లో కనీస బ్యాలెన్స్ లేకపోవడంతో చార్జీల పేరిట కట్ చేసి మిగిలిన బ్యాలెన్స్ ఇచ్చారు. కొంతమంది పింఛన్‌దారులు నెట్ సెంటర్లకు వెళ్లి మినీ బ్యాంకుల్లో ఆధార్ కార్డు వేలిముద్రతో నగదు తీసుకుంటున్నారు. ఆయా నెట్ సెంటర్లలో ఒక్కొక్క పింఛన్‌దారు నుంచి రూ.30 వసూలు చేయడంతో నెట్ సెంటర్లకు కాసుల పంట పండింది.



ఆత్రేయపురం ఐడీబీఐ బ్యాంక్ వద్ద వృద్ధుల పడిగాపులు

గోదారికి ఇరువైపులా అభివృద్ధి చేస్తా

రాజమహేంద్రవరం లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి గిడుగు

ప్రశాంతమైన జిల్లా తూర్పుగోదావరి.. అటువంటి జిల్లా వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది.. దీనికి అడ్డుకట్ట వేయాలి.. అఖండ గోదావరికి ఇరువైపులా చారిత్రక రాజమహేంద్రవరం, కొవ్వూరు పట్టణాలు ఉన్నాయి. వీటిని జంటనగరాలుగా అభివృద్ధి చేస్తే మరింత అభివృద్ధి చెందుతాయి. గుర్తింపు వస్తుంది.. ఈ ప్రాంతంలో టూరిజం అభివృద్ధికి అనుకూలత ఉంది. అవన్నీ చేయాలనేది నా లక్ష్యం. ప్రజలు కాంగ్రెస్‌ను విశ్వసిస్తున్నారు.. మళ్లీ పూర్వవైభవం వస్తుంది.. ఈ ఎన్నికల్లో గెలుపు నాదే అంటున్న రాజమహేంద్రవరం లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి గిడుగు రుద్రరాజుతో 'ఆంధ్రజ్యోతి ప్రతినిధి' చిట్‌చాట్.. - వివరాలు 7లో



జగన్ పాలనంతా దోచుకో.. దాచుకో!



గుర్తుపెట్టుకుని ఓటేయండి : సైకిల్ గుర్తుపై ఓటేయాలని సింబల్ చూపుతున్న ఆదిరెడ్డి వాసు

- అన్ని వర్గాలకు అన్యాయం చేసిన జగన్
- బాబు వస్తేనే.. భవిష్యత్ గ్యారంటీ
- కూటమిని గెలిపించండి
- రాజమండ్రి సిటీ కూటమి అభ్యర్థి ఆదిరెడ్డి

రాజమహేంద్రవరం సిటీ, మే 2 : జగన్ పాలనంతా దోచుకో దాచుకో నినాదంతోనే సాగిందని రాజమహేంద్రవరం సిటీ టీడీపీ, జనసేన,బీజేపీ ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. రాజమహేంద్రవరం 25వ డివిజన్‌లో గురువారం టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తవ్వా రాజా ఆధ్వర్యంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్‌కుమార్‌తో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి చేయని దుర్మార్గపు పనులు ఏపీ సీఎం జగన్ చేశాడన్నారు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా మార్చేశాడన్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే వారిపై అక్రమ కేసులు బనాయించి తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలంటే కూటమి అధికారంలోకి రావాలన్నారు. ఉమ్మడి మేనిఫెస్టో, లోకల్‌గా తయారు చేసిన మేనిఫెస్టో కరపత్రాలను ఓటర్లకు అందించారు.రాజమహేంద్రవరం ఎమ్మెల్యేగా తనకు సైకిల్ గుర్తుపైన, ఎంపీగా దగ్గుబాటి పురందేశ్వరి కి కమలం గుర్తుపైన ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

కూటమిని గెలిపిస్తేనే భవిష్యత్ : భవాని

కూటమి అధికారంలోకి వస్తే ప్రజలు మేలు జరుగుతుందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవాని అన్నారు. 43వ డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ కంటిపూడి పద్మావతి, క్లస్టర్ ఇన్‌చార్జి కంటిపూడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆమె ఇంటింటికి వెళ్లి ఉమ్మడి మేనిఫెస్టో కరపత్రాలను ప్రజలకు అందించారు. మహిళలను ఆప్యాయంగా పలకరించారు.చంద్రబాబును సీఎం చేసుకుంటే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. తన భర్త ఆదిరెడ్డి శ్రీనివాస్‌ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నగరాన్ని అభివృద్ధి చేసి నెంబర్ వన్‌గా నిలబెడతారని చెప్పారు. ఎంపీగా దగ్గుబాటి పురందేశ్వరిని గెలిపిస్తే కేంద్ర ప్రభుత్వం నుంచి నగరానికి ప్రత్యేక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తారని చెప్పారు. ప్రజలు భవిష్యత్ దృష్టిలో పెట్టుకుని కూటమిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమాలలో మాజీ కార్పొరేటర్ జవ్వాది మురళీకృష్ణ, టీడీపీ నాయకులు వాసంశెట్టి వెంకట సతీష్, కె.శ్రీను, చల్లా వెంకటేష్, సుధా సోమశేఖర్, నారీ బాబు, కొవ్వాడ బాబు, అడ్డగర్ల ఆనంద్, టీడీపీ,బీజేపీ,జనసేన నాయకులు కురగంటి సతీష్,భువన, చైతన్య ధర్మరాజు, ప్రసాద్, అర్లపల్లి శ్రీనివాస్ , వంగా సత్యనారాయణ, ఎస్.గిరి,దేవ కుమారి, పితాని రాము, శివారెడ్డి, మునుకోటి కొండ తదితరులు పాల్గొన్నారు.



బామ్మ.. నీ పింఛన్ పెంచుతాం : వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్



బాబు వస్తేనే.. భవిష్యత్ గ్యారంటీ : ఇంటింటికీ మేనిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేస్తున్న భవాని

తొలి ఓటు పడింది!



రాజమహేంద్రవరంలో హోం ఓటింగ్ పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారిణి మాధవీలత

- ఇంటింటా ఓటేసిన పెద్దలు, దివ్యాంగులు
- 7 నియోజకవర్గాల్లో హోం ఓటింగ్
- 1306 మందికి 1271 మంది ఓటు
- అందుబాటులో లేని 27 మంది
- 8 మంది ఓటర్ల మృతి
- 8న రెండో దఫా హోం ఓటింగ్

రాజమహేంద్రవరం, మే 2 (ఆంధ్రజ్యోతి)/ రాజమహేంద్రవరం సిటీ/ కొవ్వూరు/బిక్కవోలు/ అనపర్తి: జిల్లాలో హోం ఓటింగ్‌కు భలే స్పందన వచ్చింది. మొత్తం 1306 మంది హోం ఓటర్లు ఉండగా ఏకంగా 1271 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. వృద్ధాప్యం, ఇతర కారణాల వల్ల 8 మంది మృతిచెందారు. 27 మంది ఓటు వినియోగించుకోలేదు.వారికి ఈ నెల 8న మరోసారి హోమ్ ఓటింగ్ అవకాశం ఉన్నట్టు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కె.మాధవీలత తెలిపారు. జిల్లాలో ఏడు నియోజకవర్గాల పరిధిలోనూ ఈ విధానం కోసం 400 మంది సిబ్బందితో 69 బృందాలు ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల కమిషన్ గురువారం ఉద యం 8 గంటలకు హోం ఓటింగ్ బృందాలు ఇం టింటికి వెళ్లి 85 సంవత్సరాలు దాటిన వృద్ధులు, పీడబ్ల్యూడీ ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించినట్టు చెప్పారు. ఈ మేరకు హోం ఓటింగ్ బృం దంలో ఇద్దరు పోలింగ్ సిబ్బంది, 1 మైక్రో అబ్జర్వర్, 1 వీడియోగ్రాఫర్, 1 పోలీసు అధికారి సభ్యులుగా (మొత్తం ఐదుగురు సభ్యులు) ఉంటారని తెలిపారు. కొవ్వూరులో పోలీస్ సిబ్బంది సమయానికి రాకపోవడంతో హోం ఓటింగ్ సిబ్బందితో పాటు, సబ్ కలెక్టర్, రిటర్నింగ్ అధికారి సబ్ కలెక్టర్ ఆశుతోష్ శ్రీవాస్తవ, అసిస్టెంట్ కలెక్టర్ యశ్వంత్‌కుమార్, ఏఈఆర్వోలు తహశీల్దార్ కె. మస్తాన్, మునిసిపల్ కమిషనర్ కె.డానియల్ జోసఫ్, ఎన్నికల సిబ్బంది ఆర్డీవో కార్యాలయం ఎదుట ఎదురు చూశారు. పోలీసు సిబ్బంది ఆలస్యంగా 8-30 గంటలకు రావడంతో అరగంట ఆలస్యంగా హోం ఓటింగ్ బృందాలు బయలుదేరాయి. బిక్కవోలు మండలంలో పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేయలేని దివ్యాంగులు, వృద్ధులు 115 మందిని గుర్తించామని తహసీల్దార్ కన్యాకుమారి తెలిపారు. వీరు ఇంటి వద్ద నుంచే ఓటు వినియోగించుకోడానికి ఆరు బృందాలను ఏర్పాటు చేశామన్నారు. అనపర్తి నియోజక వర్గ పరిధిలో 16 బృందాలు హోమ్ ఓటింగ్ ప్రక్రియను నిర్వ హించినట్టు ఆర్వో ఎం.మాధురి తెలిపారు. అనపర్తిలో 408 మందికి 11 మంది మృతి చెందగా ఒకరు కాశీ యాత్రకు వెళ్ల డంతో మిగిలిన 396 మంది ఓటు హక్కు విని యోగించుకున్నట్టు చెప్పారు.



కొవ్వూరులో పోలీస్ సిబ్బంది రాక రోడ్డుపై అధికారుల వెయిటింగ్

హోం ఓట్లు పడ్డాయిలా...

నియోజకవర్గం	ఓటర్లు	దివ్యాంగులు	వృద్ధులు	మృతులు
అనపర్తి	408	219	177	--
రాజానగరం	99	66	31	2
రాజమండ్రి సిటీ	207	59	140	--
రాజమండ్రి రూరల్	107	55	50	
కొవ్వూరు	132	65	64	
నిడదవోలు	275	141	124	5
గోపాలపురం	77	37	40	1

జన కేతనం
ఆంధ్రజ్యోతి
ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా
శుక్రవారం 3 మే 2024 6





ప్రచారం హోరెత్తుతోంది..



మైకుల్లోను, సోషల్ మీడియాలోనూ దూకుడు

సెల్‌ఫోన్లకు వాయిస్ కాల్స్, సంక్షిప్త సందేశాలు

సామర్లకోట,మే 2: ఈ ఎన్నికల్లో నాయకులు గతానికి భిన్నంగా ప్రచారం చేస్తున్నారు. వీధుల్లో మైకులతో హోరెత్తిస్తుండగా, ఇళ్లల్లో సెల్‌ఫోన్‌లకు అభ్యర్థుల వాయిస్‌తో ఫోన్ చేస్తున్నారు. ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందడం, స్మార్ట్ ఫోన్లు ప్రతీ ఇంటా ఉండడంతో అభ్యర్థులు వాట్సాప్ ద్వారా ప్రతీ అంశం షేర్ చేస్తున్నారు. తమకు ఓటు వేస్తే చేయబోయే అంశాలను ఐవీఆర్ ద్వారా చెప్తున్నారు. వారం రోజులుగా ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల తరఫున ఆయా పార్టీల మద్దతుదారులు పార్టీ కార్యాలయాల ప్రతినిధులు ఫోన్ చేసి వచ్చే నెల 13న జరిగే పోలింగ్‌లో తమ అభ్యర్థికి ఓటు వేయాలని పదేపదే కోరుతున్నారు. దీని వలన ఫోన్‌రింగ్ అవుతున్న సమయంలో ఫోన్ లిఫ్ట్ చేసేందుకు చాలామంది ఒకటికి రెండు సార్లు ఆలోచిస్తున్నారు. గుర్తు తెలియని నెంబర్ల నుంచి ఫోన్ వస్తే లిఫ్ట్ చేయడానికి ఇష్టపడడం లేదు. బంధువులు, హితులు పనులపై చేసే సమయంలో కూడా ఈ నెంబరు ఎవరిదోనని తికమకపడుతున్నారు. ప్రశాంతత కోరుకునే గ్రామీణులు ఎక్కువగా సెల్‌ఫోన్‌కు దూరంగా ఉంటారు. కొద్దిరోజులుగా అనేక సార్లు ఫోన్లు వస్తుండడంతో విసుగుచెందుతున్నారు.



'లెక్క' తేలుస్తారు

- నామినేషన్ల దగ్గర నుంచి ప్రతి రూపాయికి లెక్క చెప్పాల్సిందే
- ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా ఇబ్బందే

అంబాజీపేట, మే 2: సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదలైన రోజు నుంచి పోటీలో ఉన్న అభ్యర్థులు ఖర్చులు చూపించాల్సిందే. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు అసెంబ్లీకి పోటీ చేసే అభ్యర్థి రూ.40 లక్షలు, పార్లమెంట్‌కు పోటీ చేసే అభ్యర్థి రూ. 95 లక్షల వరకూ ఖర్చు చేసుకోవాల్సి ఉంది. నామినేషన్ నాటి నుంచి ఈ ఖర్చులు అమలులోకి వస్తాయి. అభ్యర్థి జాతీయ బ్యాంకుల్లో ఖాతా తెరిచి లావాదేవీలు నిర్వహించాలి. ఎన్నికల వ్యయ పరిశీలకులు ఎప్పటికప్పుడు ఖర్చులను నమోదు చేస్తారు. అభ్యర్థులు ఖర్చుపెట్టిన లెక్కలను ఫలితాలు వెల్లడించిన తేదీ నుంచి 30 రోజుల్లోగా అభ్యర్థులు తమ పూర్తిస్థాయి ఖర్చు వివరాలను బిల్లులతో సహా అధికారులు అప్పగించాలి. లెక్కలను సరైన సమయంలో చూపకున్నా వారిపై వేటు పడటంతో పాటు తర్వాత ఎన్నికలలో పోటీ చేసే హక్కు కోల్పోవాల్సి ఉంటుంది. అలాగే ఓటర్లను ప్రలోభపెట్టేందుకు ఖర్చు చేయకూడదు. తనిఖీల్లో పట్టుబడిన నగదు, సామగ్రి అభ్యర్థివి అని తెలితే అభ్యర్థుల వ్యయంలో చేరుస్తారు. రోజువారీగా అభ్యర్థులు ఖర్చుతో పాటు పార్టీ జెండాలు, బ్యానర్లు, కరపత్రాలు పోస్టర్లు, టోపీలు, కండువాలు, భోజనాలు, వాహనాల అద్దె, ఇంధనం, సభా వేదికలు, మైకులు, పత్రికలు, టీవీ, సోషల్‌మీడియా ప్రకటనలకు చేసే ఖర్చును అభ్యర్థి ఎన్నికల వ్యయంగా లెక్కిస్తారు. వీటిలో ప్రతి దానికి బిల్లు సమర్పించాలి.

పెరుగుతున్న వ్యయ పరిమితి

ఐదేళ్లకు ఒక్కసారి జరిగే ఎన్నికల వ్యయ పరిమితి క్రమేపీ పెరుగుతోంది. 1952లలో సాధారణ ఎన్నికల్లో అసెంబ్లీ అభ్యర్థుల వ్యయ పరిమితి రూ.లక్ష ఉండేది. 1957లో రూ.2 లక్షలు, 1962లో రూ.3 లక్షలు, 1971లో రూ.4 లక్షలు, 1975లో రూ.5 లక్షలు, 1984 రూ.10 లక్షలు, 1991లో రూ.12 లక్షలు, 1999లో రూ.15 లక్షలు, 2004లో రూ.17 లక్షలు, 2009లో రూ26 లక్షలు, 2014లో రూ.28 లక్షలు, 2019లో రూ.30 లక్షలు పరిమితిని నిర్ణయించారు. ప్రస్తుతం రూ.40 లక్షలు నిర్ణయించారు.

బ్యాంకు లావాదేవీలు పైపైకి..

జగ్గంపేట, మే 2: ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎవరూ రూ.50వేలు మించి నగదుతో ప్రయాణించకూడదనే నిబంధనతో ప్రజలకు చిక్కులు ఎదురవుతున్నాయి. ఏదొక సందర్భంలో ఎక్కువ డబ్బు పట్టుకెళ్లాల్సిన పరిస్థితిలో బ్యాంకులను ఆశ్రయిస్తున్నారు. ఇక్కడ బ్యాంక్ అకౌంట్‌లో వేసుకుని తమకు అవసరమైనప్పుడు మరలా బ్యాంకు ఖాతాల్లోని నగదు విత్‌డ్రా చేసుకుంటున్నారు. ఈ మధ్య కాలంలో ఉదయం బ్యాంకుల్లో డబ్బులు వేయడం సాయంత్రానికి తమ గమ్యస్థానాలకు చేరుకున్నాక డబ్బులు విత్‌డ్రా చేయడం చేస్తున్నారు. కొంతమందికి బ్యాంకింగ్‌పై అంత అవగాహన లేకపోవడంతో డబ్బుతో ప్రయాణించడానికి నిబంధనలు అడ్డురావడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు డబ్బులు వేయడం తీయడంతో బ్యాంకింగ్ సర్వర్లపై అధిక భారం పడడంతో అవి నిలిచిపోతున్నాయి.



గీత దాటితే శిక్షార్హులే..

ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత ఎన్నికల నిబంధనలు ఉల్లఘించడం నేరం. ఈ నేరాలకు వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తారు. ప్రజా ప్రాతినిథ్యం చట్టం 1951 సెక్షన్ 123(1) ప్రకారం ఓటర్లను ప్రలోభ పెట్టడం భయందోళనలకు గురి చేయడం, కులమత విద్వేషాలను పెంచటం, వ్యక్తిగత విషయాలను విమర్శించటం నేరం. సెక్షన్ 125 ప్రకారం శతృత్వం కలిగించటం నేరం,. సెక్షన్ 126 ప్రకారం నిషేధిత ప్రాంతాల్లో ప్రచారం చేయటం కూడా నేరం. సెక్షన్ 127 ప్రకారం ఇతరుల సమావేశాలకు భంగం కలిగించటం 127 (ఎ) ప్రకారం పోస్టర్లు, కరపత్రాలపై నియంత్రణ లేకపోవటం కూడా నేరం.. సెక్షన్ 128 ప్రకారం రహస్య ఓటింగ్‌కు భంగం కలిగించటం నేరం. సెక్షన్ 130,131,132, ప్రకారం పోలింగ్ కేంద్రాలు వద్ద ప్రచారం చేయటం క్రమశిక్షణ లేకుండా బూత్‌ల వద్ద ప్రవర్తించటం నేరం. సెక్షన్ 133 ప్రకారం పోలింగ్ బూత్‌ల వద్దకు ఓటర్లను వాహనాల ద్వారా తరలించటం నేరం. సెక్షన్ 134 ప్రకారం ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తూ తాయిలాలు అందించటం నేరం, సెక్షన్ 135,135ఎ, 136 ప్రకారం పోలింగ్ కేంద్రాలలోకి చొరబడటం, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను, రికార్డులను తొలగించటం నేరం, సెక్షన్ 171జీ ప్రకారం ఎన్నికలకు సంబంధించి అసత్య ప్రచారాలు చేయటం నేరం. సెక్షన్ 172హెచ్, 172ఐ ప్రకారం ఖర్చులు జమా లెక్కలు చెప్పకపోవటం వంటి తదితర నేరాలన్ని ఎన్నికలు ప్రవర్తనా నియమవళి కిందకే వస్తాయి.

ఎవరేం చేస్తారు..?

- ఎన్నికల విధుల్లో అధికారుల బాధ్యతలు కీలకం
- ఒక్కో అధికారిది ఒక్కో విధి..

ఆర్వో

శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలు నిర్వహణ నేపథ్యంలో ప్రతి నియోజకవర్గానికి ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఉంటారు. ఆయా నియోజకవర్గంలో రెవెన్యూ డివిజనల్ అధికారి లేదా జేసీ స్థాయి అధికారి రిటర్నింగ్ అధికారిగా వ్యవహరిస్తారు. నియోజకవర్గంలో నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ అభ్యర్థుల గుర్తుల కేటాయింపులు తదితర వాటిని వీరే చూస్తారు. అభ్యర్థుల తుది జాబితా వారే తయారు చేస్తారు. పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహించే సిబ్బంది నియామకం ఓట్ల లెక్కింపు ఫలితాల వెల్లడి తదితర పనులు ఆర్వో పర్యవేక్షణలో జరుగుతాయి. ఆర్వో అన్ని విధాలుగా సహాయం చేస్తూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు తోడ్పడతారు.

ఎనిమిది నుంచి పది పోలింగ్ కేంద్రాలకు ఓ సెక్టోరల్ అధికారిని నియమిస్తారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చోట్ల 144 సెక్షన్ విధించే అవకాశం సెక్టోరల్ అధికారికే ఉంటుంది. సమస్యాత్మక గ్రామాలు, పోలింగ్‌బూత్‌లు గుర్తించి అక్కడ బందోబస్తుకు సిఫార్సు చేస్తారు.

మండపేట, మే 2: త్వరలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ జరగనుంది. అధికారులు ఎన్నికల ఏర్పాట్లలో బిజీ అయిపోయారు. ఈ ఎన్నికల్లో జిల్లా అధికారి మొదలుకుని పోలింగ్ స్థాయి అధికారి వరకు అందరూ కీలకమే.. నామినేషన్ల స్వీకరణ నుంచి ఫలితాల వెల్లడి వరకు అధికారుల పాత్ర చాలా కీలకం. ఇక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూసే బాధ్యత కూడా వారిదే.. జిల్లాస్థాయిలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీతో పాటు వివిధ పోలింగ్ ఆఫీసర్లు నిరంతరం ఎన్నికల విధులు నిర్వర్తిస్తుంటారు. ప్రధాన ఎన్నికల అధికారి పర్యవేక్షణ నియంత్రణకు లోబడి ప్రతి జిల్లాకు ఒక అధికారి ఉంటారు. సంబంధిత కలెక్టర్ ఈ బాధ్యతలను నిర్వహిస్తారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియామవళి అమలు చేస్తూ ఎన్నికల నిర్వహణలో ముఖ్య పాత్ర పోషిస్తారు.

ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు

నియోజకవర్గ స్థాయిలో ఉండే ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం ఎక్కడా మద్యం, నగదు పంపిణీలు జరగకుండా ఓటర్లను రాజకీయ పార్టీలు ప్రలోభాలకు గురిచేయకుండా చూస్తారు. బహుమతుల తరలింపునకు అడ్డుకట్ట వేస్తారు.


మైక్రో అబ్జర్వర్లు

ఎన్నికలు జరిగే తీరుపై నివేదికను రూపొందించి జిల్లా, రాష్ట్ర ఎన్నికల అధికారులకు పంపటంలో వీరి పాత్ర కీలకం. ఇక కొత్తగా ఓటు నమోదు చేసుకునే వారికి దరఖాస్తులు అందజేయటం, ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకునేలా చూడటం బీఎల్వోల బాధ్యత.. పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాల కల్పన, ఓటరు జాబితాల ప్రదర్శన, పోలింగ్ కేంద్రాలు మార్పు తదితర సేవలను అందిస్తారు.

ఓటర్ల జాబితా అధికారులు

ఓటర్ల జాబితాను తయారు చేయటం ఈయన బాధ్యత. ఓటు నమోదు చేసుకునేవారు జాబితాలో పేర్లు తప్పుగా ఉంటే వారు ఈయనను సంప్రదిస్తే తగిన చర్యలు తీసుకుంటారు.ఈయన పర్యవేక్షణలో కొంతమంది సిబ్బంది పనిచేస్తుంటారు.

రాష్ట్ర రాజకీయాలలో అనపర్తి నియోజకవర్గానికి ప్రత్యేక స్థానం ఉంది. ఇక్కడి ఓటర్ల తీర్పును బట్టే రాష్ట్ర పరిస్థితులు ఉంటాయనడంలో అతిశయోక్తి లేదు. ఇక్కడ ఓటర్లు సామాన్యులను సైతం అందలమెక్కిస్తారు. రామవరం పంచాయతీ సర్పంచ్‌గా ఉన్న నల్లమిల్లి మూలారెడ్డిని నియోజకవర్గ ప్రజలు నాలుగు సార్లు అసెంబ్లీకి పంపగా, అనపర్తి సర్పంచ్‌గా ఉన్న తేతలి రామారెడ్డిని ఇక్కడి ప్రజలు రెండు సార్లు అసెంబ్లీకి పంపారు. సామాజిక వర్గాల ప్రాతిపదికన రెడ్డి ఓటర్లు అధికంగా ఉన్న అనపర్తి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి 2019వరకు జరిగిన తొమ్మిది ఎన్నికల్లో ఐదుసార్లు పట్టం కట్టారు. 2014 ఎన్నికలలో వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి తీరుతుందని విశ్లేషకుల అంచనాలను వమ్ము చేస్తూ ఇక్కడి ఓటర్లు తెలుగు దేశం పార్టీకి పట్టంగట్టారు. అయితే ఇప్పుడు అనూహ్యంగా అనపర్తిలో బీజేపీ తెరపైకి వచ్చింది. గత ఎన్నికలలో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఎన్డీయే అభ్యర్థిగా బీజేపీ తరపున రంగంలోకి దిగగా వైసీపీ నుంచి ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి తిరిగి వైసీపీ తరపున బరిలో నిలిచారు.



పదాల సత్యనారాయణరెడ్డి | తేతలి లక్ష్మీనారాయణరెడ్డి | పాలచర్ల పనసరామన్న | వల్లూరి రామకృష్ణ చౌదరి | పదాల అమ్మిరెడ్డి | నల్లమిల్లి మూలారెడ్డి | తేతలి రామారెడ్డి | నల్లమిల్లి శేషారెడ్డి | నల్లమిల్లి రామకృష్ణారెడ్డి | సత్తి సూర్యనారాయణరెడ్డి

- అనపర్తి ఓటర్ల తీర్పు విలక్షణం
- సామాన్యులను సైతం అందలమెక్కించిన ఓటర్లు
- ఇక్కడ గెలిచే పార్టీకే రాష్ట్రంలో అధికారం వచ్చే సంప్రదాయం
- సర్పంచ్‌లు సైతం ఎమ్మెల్యేలైన వైనం

● (అనపర్తి)

సామాన్యులకు అందలం



అనపర్తిలో ఐటీసీ లిమిటెడ్, ఐఎల్‌టీడీ ఫ్యాక్టరీ ఉన్నాయి. బిక్కవోలులో గ్రాసిమ్ ఇండస్ట్రీస్ ఉంది. అలాగే అనపర్తి నియోజకవర్గం వ్యాప్తంగా చాలా కోళ్ల ఫారాలు ఉన్నాయి. రైస్‌మిల్లులకు కూడా ఈ ప్రాంతం ప్రసిద్ధి



నియోజకవర్గ ఆవిర్భావం

1952లో నియోజకవర్గం ఏర్పడింది. 2009లో నియోజకవర్గాల పునర్విభజన జరిగింది. 2009 ఎన్నికలలో నల్లమిల్లి శేషారెడ్డి కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2014 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ తరపున మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి మూలారెడ్డి తనయుడు రామకృష్ణారెడ్డి మూలారెడ్డి వారసుడిగా బరిలో దిగారు. వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున మాజీ ఎమ్మెల్యే తేతలి రామారెడ్డి మేనల్లుడు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పోటీ చేశారు. అయితే ఇక్కడ స్వల్ప మెజారిటీతో రామకృష్ణారెడ్డి (తెలుగు దేశం) ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2019లో తిరిగి వీరిద్దరే ప్రధాన పోటీలో నిలవగా వైసీపీ అభ్యర్థి డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి టీడీపీ అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డిపై 55 వేల భారీ మెజారిటీతో విజయం సాధించారు.



జి.మామిడాడలో కోదండ రామాలయం

గుర్తింపు పొందిన నేతలు

1971లో నల్లమిల్లి మూలారెడ్డి అనపర్తి మండల రామవరం సర్పంచ్‌గా గెలుపొంది 1983లో తెలుగుదేశం పార్టీ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికై నాలుగు పర్యాయాలు శాసన సభ్యునిగా సేవలందించారు. అప్పట్లో సమితి ఎన్నికలలో ఉండవిల్లి సత్యనారాయణమూర్తిపై పోటీ చేసి రాష్ట్ర ప్రముఖుల వద్ద గుర్తింపు పొందారు. నమ్ముకున్న వారి కష్టాలను తీర్చే నాయకుడిగా పేరు పొందారు. ఇటీవల ఆయన అనారోగ్యంతో మృతి చెందారు. తేతలి రామారెడ్డి అనపర్తి గ్రామ సర్పంచ్‌గా రాజకీయాల్లో ప్రవేశించారు. కాంగ్రెస్ పార్టీ తరపున 1989, 2004లో రెండు పర్యాయాలు శాసనసభ్యునిగా పనిచేశారు. సౌమ్యుడిగా పేరుగాంచిన తేతలి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆదిత్య విద్యా సంస్థల అధినేత నల్లమిల్లి శేషారెడ్డి పట్టభద్రుల నియోజకవర్గం నుంచి తొలుత ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. తదుపరి 2009 ఎన్నికలలో అనపర్తి అసెంబ్లీ నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.



అనపర్తి దేవీచౌక్

అనపర్తి నియోజకవర్గంలో విలక్షణ ఓటరు

రాజకీయ చరితం

భారతదేశ స్వాతంత్య్రం అనంతరం 1952లో ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో ద్విసభ నియోజకవర్గంగా అనపర్తి నియోజకర్గం ఏర్పడింది. అప్పటికి కొనసాగుతున్న పిర్కాల వ్యవస్థలో అనపర్తి, సోమేశ్వరం పిర్కాలను అనపర్తి నియోజకవర్గంగా రూపొందించారు. ఈ ద్విసభ నియోజకవర్గానికి తొలిసారిగా కొంకుదురు గ్రామానికి చెందిన పడాల సత్యనారాయణరెడ్డి(కాంగ్రెస్) ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1955లో జరిగిన ఎన్నికలలో తేతలి లక్ష్మీనారాయణరెడ్డి(ప్రజాపార్టీ) ఎన్నికయ్యారు. అనంతరం జరిగిన పునర్విభజనలో అనపర్తి నియోజకవర్గం నుంచి సోమేశ్వరం పిర్కాను తొలగించి తాపేశ్వరం పిర్కాను జత చేశారు. ఈ పునర్విభజనతో అప్పటి వరకు రెడ్డి సామాజిక నియోజకవర్గంగా కొనసాగిన అనపర్తి కమ్మ సామాజిక వర్గం చేతుల్లోకి వెళ్లింది. 1962 నుంచి 1967 వరకు మండపేటకు చెందిన పాలచర్ల పనసరామన్న (కమ్యూనిస్టు పార్టీ), 1967 నుంచి 1978 వరకు వల్లూరి రామకృష్ణ చౌదరి(కాంగ్రెస్) ఎమ్మెల్యేలుగా పనిచేశారు. తిరిగి 1978లో జరిగిన పునర్విభజనలో అనపర్తి, సోమేశ్వరం పిర్కాలు జతకలిశాయి. దీంతో రెడ్డి సామాజిక వర్గానికి రాజకీయ నాయకత్వం లభించింది. 1978లో కొమరిపాలెంకు చెందిన పడాల అమ్మిరెడ్డి(జనతాపార్టీ) తరఫున ఎన్నికయ్యారు. 1983,85,94,99 సంవత్సరాలలో జరిగిన ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ తరఫున నల్లమిల్లి మూలారెడ్డి ఎన్నికయ్యారు. 1989,2004లో తేతలి రామారెడ్డి కాంగ్రెస్ పార్టీ తరఫున ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2009లో జరిగిన పునర్విభజనలో అనపర్తి, బిక్కవోలు, రంగంపేట, పెదపూడి మండలాలు కలిసి నియోజకవర్గంగా ఏర్పడ్డాయి. పునర్విభజన తర్వాత 2009 ఎన్నికలలో నల్లమిల్లి శేషారెడ్డి కాంగ్రెస్ పార్టీ తరఫున ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2014లో జరిగిన ఎన్నికలలో నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తెలుగుదేశం పార్టీ తరఫున ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2019లో జరిగిన ఎన్నికలలో వైసీపీ తరఫున పోటీ చేసిన డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.



బిక్కవోలులో సుబ్రహ్మణ్యేశ్వర ఆలయం



వేధిస్తున్న సమస్యలు

ఎప్పటికి పరిష్కారమయ్యేనో..

అనపర్తి నియోజకవర్గంలో చాగల్నాడు ఎత్తిపోతల పథకం మరమ్మత్తులు చేపట్టి మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తన పదవీకాలంలో వేలాది ఎకరాలకు నీరందించారు. ప్రస్తుతం వైసీపీ పాలనలో తిరిగి మరమ్మత్తులకు గురైనా పూర్తి స్థాయిలో మరమ్మత్తులు జరగక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. . వేమగిరి నుంచి సామర్లకోట వరకు ఎర్రకాలువలో అనేక వ్యర్థాలు కలిసి నీరు కలుషితమవుతోంది. మురుగు నీరు పోయేందుకు ఈ కెనాల్‌కు అనుసంధానంగా డెడికేటెడ్ చానల్ ఏర్పాటు చేయాల్సి ఉంది. దీని నిర్మాణం కోసం మాజీ శాసన సభ్యుడు తేతలి రామారెడ్డి ప్రయత్నాలు చేసినప్పటికి ఫలితం లేకపోయింది. ఈ సమస్య పరిష్కారానికి ప్రజా ప్రతినిధులు కృషి చేయాల్సి ఉంది. అదే విధంగా వేమగిరి సామర్ల కోట కెనాల్ రోడ్డు అధ్వాన స్థితికి చేరుకుంది.

నియోజకవర్గ ఓటర్ల వివరాలు

మొత్తం గ్రామాలు 58
మొత్తం ఓటర్లు : 2,23,253
మహిళలు : 1,13,930
పురుషులు : 1,09,323
పోలింగ్ కేంద్రాలు 228

సంవత్సరం	విజేత	పార్టీ
1952	పడాల సత్యనారాయణరెడ్డి	కాంగ్రెస్
1955	తేతలి లక్ష్మీనారాయణరెడ్డి	ప్రజాపార్టీ
1962	పాలచర్ల పనసరామన్నచౌదరి	కమ్యూనిస్టు పార్టీ
1967	వల్లూరి రామకృష్ణ చౌదరి	కాంగ్రెస్
1972	వల్లూరి రామకృష్ణ చౌదరి	కాంగ్రెస్
1978	పడాల అమ్మిరెడ్డి	జనతాపార్టీ
1983	నల్లమిల్లి మూలారెడ్డి	తెలుగుదేశం
1985	నల్లమిల్లి మూలారెడ్డి	తెలుగుదేశం
1989	తేతలి రామారెడ్డి	కాంగ్రెస్
1994	నల్లమిల్లి మూలారెడ్డి	తెలుగుదేశం
1999	నల్లమిల్లి మూలారెడ్డి	తెలుగుదేశం
2004	తేతలి రామారెడ్డి	కాంగ్రెస్
2009	నల్లమిల్లి శేషారెడ్డి	కాంగ్రెస్
2014	నల్లమిల్లి రామకృష్ణారెడ్డి	తెలుగుదేశం
2019	డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి	వైసీపీ

రాజమహేంద్రవరం-కొవ్వూరును జంట నగరాలుగా అభివృద్ధి చేస్తాం



ఇక్కడి ప్రజలకు అన్నీ తెలుసు
అనేక మంది సామాన్యులను గెలిపించారు
ఓ సామాన్యుడిగా నన్నూ గెలిపిస్తారు
చారిత్రక నగరంలో శాంతిభద్రతలు నెలకొల్పుతా

ఆంధ్రజ్యోతితో

రాజమహేంద్రవరం లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి గిడుగు రుద్రరాజు

ప్రశ్న: మీ ప్రచారం ఎలా ఉంది? ప్రజా స్పందన ఎలా ఉంది?

జ: ప్రచారం ముమ్మరం చేశాం. అనూహ్య ప్రజా స్పందన లభిస్తోంది. గురువారం ద్వారకా తిరుమల వెళ్లాను. ప్రజలు దగ్గరకొచ్చి ఆశీర్వదిస్తున్నారు. ఇండియా కూటమిలో భాగస్వాములైన వామపక్షాలు, ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు ఇప్పటికే ఇక్కడకు వచ్చి కాంగ్రెస్‌కు మద్దతుగా ప్రచారం చేశారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ఇక్కడ రెండు రోజులు పర్యటించారు. తమ నేత షర్మిలారెడ్డితో కలిసి సీపీఎం కార్యదర్శి శ్రీనివాసరావు రోడ్‌షో నిర్వహించారు.

ప్రశ్న: గెలుపు ధీమాలో ఉన్నట్టున్నారు..?

జ: నూటికి నూరుశాతం గెలుపు ధీమా ఉంది. కూటమి అభ్యర్థి స్థానికేతరరాలు. ఇక వైసీపీ అభ్యర్థికి రాజకీయ అవగాహన లేదు. అనుభవం లేదు. నేను విద్యార్థి ఉద్యమాలలోనూ, యువజన ఉద్యమాలలో పాల్గొని రాజకీయాలలోకి వచ్చాను. మెడికల్ అండ్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా జిల్లా ప్రజలకు బాగా దగ్గరయ్యాను. ఎమ్మెల్సీగా అందరితో సత్సంబంధాలు పెంచుకున్నాను. నన్నయ వర్సిటీ, ఎయిర్‌పోర్ట్, గామన్ బ్రిడ్జి ఏర్పాటు ఘనత కాంగ్రెస్‌దే.

ప్రశ్న: కాంగ్రెస్ పట్ల ప్రజల ఆలోచన మారిందనుకుంటున్నారా?

జ: కచ్చితంగా మార్పు వచ్చింది. విభజన కేవలం కాంగ్రెస్ వల్ల కాదు. అన్ని పార్టీల ఆమోదం వల్లే జరిగింది. బీజేపీ ఒక ఓటు రెండు రాష్ట్రాల నినాదం చేసిన సంగతి తెలిసిందే. చారిత్రక రాజమహేంద్రవరంలో బ్లేడ్ బ్యాచ్‌లు, గంజాయి బ్యాచ్‌లు పెరిగిపోయాయి. మహిళలకు రక్షణలేదు. నేను అరాచక శక్తులను అరికడతాను.

ప్రశ్న: ప్రజలను మీరెలా ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు?

జ: రాహుల్‌గాంధీ ప్రధాని కావాలని ప్రజలు కోరుతున్నారు. ఎస్సీ, ఎస్టీలకు సబ్-ప్లాన్ ఏర్పాటు చేసింది కాంగ్రెస్. రిజర్వేషన్లు కాపాడుతున్నది కాంగ్రెస్సే. మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్లు ఇచ్చిందీ కాంగ్రెస్సే. ఆహార భద్రత, ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం వంటి విప్ల వాత్మక మార్పులు తెచ్చిందే కాంగ్రెస్. ప్రత్యేక హోదా, పోలవరం, రాజధాని నిర్మాణం, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కాంగ్రెస్ మాత్రమే చేయగలదు.

ప్రశ్న: రాష్ట్రంలో అధికార వైసీపీ పట్ల మీ వైఖరి ఏంటి?

జ: వైసీపీ అరాచకాలను ఎండగడుతున్నాం. ఆర్థిక వ్యవస్థ దెబ్బతింది. అప్పులపాలైంది. కాని వైసీపీ కేంద్రానికి తొత్తుగా ఉంది. ప్రతిపక్షం పొత్తుతో ఉంది. మాకు ఇద్దరూ శత్రువులే.

ప్రశ్న: మీ హామీలు ఏంటి?

జ: అఖండ గోదావరికి ఇరువైపులా ఉన్న చారిత్రక రాజమహేంద్రవరం, కొవ్వూరు పట్టణాలను జంటనగరాలుగా అభివృద్ధి చేస్తే మరింత అభివృద్ధి చెందుతాయి. ఈప్రాంతంలో టూరిజం అభివృద్ధి చేయాలనేది నా లక్ష్యం. సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్కు ఒకటి ఏర్పాటు చేయాలి. కడియం నర్సరీలను ఆధారపడి పనిచేసేవారి కోసం మౌలిక సదుపాయాలు కల్పించాలి. రెస్ట్‌రూమ్‌ల వంటి షెల్టర్లు కూడా అవసరం.సరైన మార్కెటింగ్ సదుపాయం ఉండాలి. గోదావరిపై ఇంకా కనెక్టివిటీపెంచాలి. చారిత్రక కట్టడాలను స్మారకకట్టడాలుగా నిలుపుకోవాలి.

ప్రశ్న: ఇక్కడ ఓటర్లకు ఏం పిలుపు ఇస్తున్నారు?

జ: రాహుల్‌గాంధీ, ఖర్గేలు వండర్‌ఫుల్ మేనిఫెస్టో ప్రకటించారు. రాహుల్‌ను ప్రధానిని చేయడానికి ప్రజలంతా ముందుకు రావాలి. రాజమహేంద్రవరం రాజకీయ చైతన్యానికి కేంద్రం. నేనూ విద్యార్థి యువజన ఉద్యమాలలో భాగస్వామ్యుడయ్యాను. అనేక మందితో పరిచయాలు ఉన్నాయి.

(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)

దుర్గాడలో నాగబాబు, హైపర్ ఆది రోడ్‌షో



మాట్లాడుతున్న నాగబాబు

గొల్లప్రోలు రూరల్, మే 2: గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామంలో జనసేన ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు బుధవారం రోడ్ షో నిర్వహించారు. పిఠాపురం మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్వీఎస్ఎన్ వర్మ, బీజేపీ ఇన్‌చార్జి డాక్టర్ కృష్ణంరాజు, స్టార్ క్యాంపెయినర్ హైపర్ ఆదిలతో కలిసి నిర్వహించిన ఈ రోడ్‌షోకు అపూర్వ స్పందన లభించింది. గ్రామంలోని గొల్లపేట, ఆటోస్టాండు, బాబు హౌస్, వీవర్స్ కాలనీ, రైల్వేస్టేషన్, పల్లపువీధి, రామాలయం సెంటర్, మెయిన్‌రోడ్డు మీదుగా సాగిన ఈ రోడ్‌షోకు ప్రజలు అడుగడుగునా నీరాజనం పలికారు. మహిళలు హారతులు ఇచ్చారు. ప్రజలు భారీగా రోడ్లపైకి రావడంతో నాగబాబు, వర్మ ఓపెన్‌టాపు జీపు దిగి వారితో కొంతదూరం పాదయాత్ర చేశారు. రోడ్‌షోలో ప్రజలనుద్దేశించి నాగబాబు మాట్లాడుతూ దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా పిఠాపురాన్ని తీర్చిదిద్దాలని పవన్‌కల్యాణ్ కృతనిశ్చయంతో ఉన్నారని తెలిపారు. అధికారంలో లేకపోయినా సినిమాల్లో సంపాందించిన సొమ్మును ఖర్చుపెట్టి ఆత్మహత్య చేసుకున్న కౌలురైతు కుటుంబాలను ఆదుకోవడంతో పాటు కష్టసమయాల్లో ప్రజలకు అండగా ఉన్నారని చెప్పారు. కాకినాడ సెజ్ ప్రాంతంలో వస్తున్న అరబిందో ఫార్మా సహా ఇతర పరిశ్రమల్లో 75 శాతం ఉద్యోగాలు స్థానిక యువతకు కల్పిస్తామని తెలిపారు. ఇతర ప్రాంతాలు నుంచి పారిశ్రామిక వేత్తలను తీసుకువచ్చి ఇక్కడ పరిశ్రమలు పెట్టేలా ప్రోత్సహిస్తామన్నారు. యువతకు వారికి ఆసక్తి ఉన్న రంగాల్లో శిక్షణ ఇప్పిస్తామని తెలిపారు. పిఠాపురాన్ని టెంపుల్ సిటీగా అభివృద్ధి చేస్తామన్నారు. జనసేన జిల్లా కార్యదర్శి జ్యోతుల శ్రీనివాస్, టీడీపీ మండలశాఖ అధ్యక్షుడు ఉలవకాయల దేవేంద్రుడుతో పాటు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హైపర్ ఆది పంచులే..పంచులు

పిఠాపురం/గొల్లప్రోలు రూరల్, మే 2: 'మీ ఇంటిలో మంచి జరిగితేనే ఓటు వేయమని జగన్ అంటున్నారు, వారింటిలోనే మాకు మంచి జరగలేదని, ఇద్దరు చెల్లెళ్లు రోడ్డు మీద తిరుగుతున్నారు. వాళ్లింటిలోనే మంచి జరగనప్పుడు మీ ఇంటిలో మంచి జరిగిందంటే నమ్ముతారా' అని జనసేన స్టార్ క్యాంపెయినర్ హైపర్ ఆది అన్నారు. గొల్లప్రోలు మండలం దుర్గాడలో బుధవారం జనసేన నేత నాగబాబు, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మలు నిర్వహించిన రోడ్‌షోలో పాల్గొన్న హైపర్ ఆది జగన్‌పై, వైసీపీ నేతలపై పంచుల మీద పంచులు వేశారు. కల్తీ మద్యం, కల్తీ ప్రభుత్వం పోవాలంటూ కూటమి అభ్యర్థులకు, పిఠాపురం అసెంబ్లీ, కాకినాడ ఎంపీ జనసేన అభ్యర్థులకు ఓటు వేయాలన్నారు. ప్రస్తుతం పిఠాపురంలో ఎందుకు పుట్టలేదనే బాధ ఉందని, పుట్టి ఉంటే పవన్‌కు ఓటు వేసే అవకాశం లభించేది అని తెలిపారు. బటన్ నొక్కితే రూ. 10వేలు ఆడవాళ్ల ఖాతాల్లో పడుతున్నాయని జగన్ అంటున్నారని, అదే రోజు సాయంత్రం మగవాళ్లు మూత విప్పితే రూ.30 వేలు పోతున్నాయని చెప్పారు. పొద్దున బటన్ నొక్కుతున్నారు, సాయంత్రం పీక నొక్కుతున్నారని సెటైర్లు వేశారు. పిఠాపురం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వంగా గీతావిశ్వనాథ్‌కు ప్రచారంలో వడదెబ్బ తగిలింది అంటున్నారు. అయిదేళ్లల్లో మనకు ఇంతకంటే పెద్ద దెబ్బలు తగిలాయి, రాబోయే రోజుల్లో 151 నియోజకవర్గాల్లో వైసీపీ అభ్యర్థులకు వడదెబ్బలు తగులుతాయి, ఇటువంటి డ్రామాలు నమ్మకండి అని సూచించారు. ఆది పంచులకు ప్రజలు నుంచి మంచి స్పందన లభించింది.

విహారంలో విషాదం

సీతపల్లి వద్ద వాగులోకి దిగి ఇద్దరు యువకుల మృతి









రంపచోడవరం/సామర్లకోట, మే 2: అల్లూరి జిల్లా రంపచోడవరం మండలం సీతపల్లి సమీపాన ఉన్న విహార ప్రాంతంలోని వాగులోకి దిగి కాకినాడ జిల్లా సామర్లకోటకు చెందిన ఇద్దరు యువకులు గురువారం మధ్యాహ్నం మృతి చెందారు. సామర్లకోట పట్టణం బ్రౌన్‌పేట, గణేష్ కాలనీలకు చెందిన మొత్తం 13 మంది విహార యాత్రకు వచ్చారు. వారంతా సీతపల్లి సమీపాన వాగులోకి దిగగా వర్థనపు రాజ్‌కుమార్(28), మాసా అభిలాష్(29) మునిగిపోయారు. కొద్దిసేపటికి మృతదేహాలను బయటకు తీసి రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి తరలించారు. అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసు అధికారులు వివరించారు. పెయింటింగ్ పనిచేసుకుని కుటుంబాలను పోషించుకునే ఇద్దరూ మృతిచెందడంతో సామర్లకోటలోని బలుసులపేట, గణేష్ కాలనీలు విషాదఛాయలు అలుముకున్నాయి.

ఆటోలో రూ.2.10 లక్షలు సీజ్

అప్పు తెచ్చుకున్న సొమ్ము అంటూ బాధితులు లబోదిబో

గొల్లప్రోలు రూరల్, మే 2: బ్యాంకులో బంగారు నగలు తాకట్టు పెట్టి తీసుకువెళుతున్న నగదును పోలీసులు, ఫ్లయింగ్‌స్క్వాడ్ అధికారులు సీజ్ చేయడం వివాదాస్పదంగా మారింది. అన్ని ఆధారాలు చూపించినా నగదును స్వాధీనం చేసుకున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేబ్రోలు గ్రామానికి చెందిన పి.గంగమణి దుర్గ తన కుటుంబ అవసరాలు నిమిత్తం గొల్లప్రోలు స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియాలో బంగారు వస్తువులు తనఖా పెట్టి రూ.2.10 లక్షలు అప్పుగా తీసుకున్నారు. ఆ మొత్తాన్ని తీసుకుని ఆటోలో ఇంటికి వెళుతుండగా గొల్లప్రోలు ఎస్ఐ బాలాజీ తాటిపర్తి జంక్షన్ వద్ద తనిఖీలు నిర్వహించి స్వాధీనం చేసుకున్నారు. ఆ నగదును గొల్లప్రోలు టోల్‌గేట్ ఫ్లయింగ్‌స్క్వాడ్‌కు అప్పగించారు. దీనిపై బాధితురాలు తల్లి తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. బంగారు వస్తువులను బ్యాంకులో తాకట్టు పెట్టి అప్పు తీసుకుని నగదు పట్టుకెళుతుండగా పోలీసులు నగదు స్వాధీనం చేసుకున్నారని, అన్ని ఆధారాలు చూపినా వదిలిపెట్టలేదని తెలిపారు. తన కుమార్తె గర్భిణీ అని, నిబంధనలకు విరుద్ధంగా నగదు స్వాధీనం చేసుకున్నారని చెప్పారు. ఎన్నికలు అంటూ సామాన్యులను ఇబ్బందులు పెడతారా అని ప్రశ్నించారు. అధికార వైసీపీ నేతలు బహిరంగంగా నగదు పంపిణీ చేస్తున్నా తమకు పట్టనట్లు వ్యవహరిస్తున్న పోలీసులు సామాన్యులపై మాత్రం తమ ప్రతాపం చూపిస్తూ వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నారనే ఆరోపణలు వెలువెత్తుతున్నాయి.

మోదీ సభకు చురుగ్గా ఏర్పాట్లు



ఏర్పాట్లపై చర్చిస్తున్న పోలీసు అధికారులు

కడియం, మే 2: ఎన్డీయే కూటమి ఆధ్వర్యంలో ఈనెల 6వ తేదీన వేమగిరి జాతీయ రహదారి పక్కన ఉన్న ఖాళీ స్థలంలో ప్రధాని మోదీ సభకు ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. ఈ సభలో ప్రధాని మోదీ, టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు, జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ రానున్నట్లు రాజమహేంద్రవరం పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి కాశీ రాజు తెలిపారు. ఈ సభకు సంబంధించి అధికారులతో చర్చించారు. ఎంతమంది వస్తారు ? ఎన్ని కార్లు ? బస్సులు అనే విషయాలను తెలియజేశారు. ట్రాఫిక్ నియంత్రణ ఏర్పాట్లు పక్కాగా చేస్తామని ఐజీ అశోక్‌కుమార్ తెలిపారు. ఈ ముగ్గురు నేతలు వచ్చేందుకు అనువైన హెలిప్యాడ్ ప్రదేశాలను గురువారం ఏలూరు రేంజ్ ఐజీ అశోక్‌కుమార్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, జేసీ తేజ్‌భరత్ పరిశీలించారు. బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన వారిలో జిల్లా రెవెన్యూ అధికారి నరసింహారావు, డీపీవో రాంబాబు, డీఎస్పీ అంబికా ప్రసాద్, సీఐ తులసీధర్, ఎంపీడీవోలు రాజ్‌మనోజ్, డి.శ్రీనివాసరావు, తహసీల్దార్ రమాదేవి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొమ్ముల దత్తు, రూరల్ బీజేపీ ఇన్‌చార్జి ఆకుల శ్రీధర్ తదితరులు ఉన్నారు.

15 బైక్‌లు స్వాధీనం

సామర్లకోట, మే 2: సామర్లకోట, కిర్లంపూడి, గండేపల్లి, రాజానగరం తదితర ప్రాంతాలలో ఇటీవల కాలంలో తాళాలు వేసి ఉన్న మోటార్ సైకిళ్లను దొంగలిస్తున్న మండపేట మండలం తాపేశ్వరం గ్రామానికి చెందిన బండారు మధుబాబును అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి 15 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు పెద్దాపురం డీఎస్పీ కె.లతాకుమారి వెల్లడించారు. గురువారం సామర్లకోట పోలీస్‌స్టేషన్‌లో విలేకరులకు డీఎస్పీ వివరాలు అందించారు. కిర్లంపూడిలో అనుమానాస్పదంగా తిరుగుతున్న మధుబాబును పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించడంతో మోటార్ సైకిళ్ల చోరీలు గురించి బయటపడిందన్నారు. బైక్‌ల విలువ సుమారు రూ.5.63 లక్షలు ఉంటుందని చెప్పారు. ఈ మేరకు క్రైం సీఐ అంకబాబు, జగ్గంపేట సీఐ లక్ష్మణరావు, కిర్లంపూడి ఎస్ఐ ఎస్‌కే జబీర్‌లను డీఎస్పీ అభినందించారు.

పేదరిక నిర్మూలనే లక్ష్యం

● లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయ సత్య

రాజమహేంద్రవరం సిటీ, మే 2: రిటైర్డ్ ఐఏఎస్ అధికారి విజయకుమార్ దళపతి స్థాపించిన లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ లక్ష్యం పేదరిక నిర్మూలన అని ఆ పార్టీ రాజమహేంద్రవరం అసెంబ్లీ అభ్యర్థి విజయసత్య అన్నారు. రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. విజయకుమార్ దళపతి ఎంతో మంచి ఆశయాలతో పార్టీని నడిపిస్తున్నారని, అనుగుణంగా తాము నడుచుకుంటామన్నారు.



పాస్టర్స్ ఆత్మీయ సమావేశంలో కూటమి బీజేపీ అభ్యర్థి నల్లమిల్లి, దగ్గుబాటి హితేష్‌లను సత్కరిస్తున్న పాస్టర్స్ అసోసియేషన్





రంగంపేట, మహేంద్రవాడలో ప్రచారం నిర్వహిస్తున్న నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సతీమణి మహాలక్ష్మి, తనయుడు మనోజ్‌రెడ్డి

నన్నయలో ఎమ్మెస్సీ జియో ఇన్ఫర్మేటిక్స్ కోర్సు ప్రారంభం



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న వీసీ పద్మరాజు

దివాన్‌చెరువు, మే 2 : ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం స్థానిక ప్రాంగణంలో ఎంఎస్సీ జియో ఇన్ఫర్మేటిక్ కోర్సును ప్రారంభిస్తున్నామని, ఏపీ పీజీసెట్ ద్వారా విద్యార్థులు ఈకోర్సులో ప్రవేశం పొందవచ్చునని ఉపకులపతి ఆచార్య కె.పద్మరాజు తెలిపారు. దీనికి సంబంధించిన బ్రోచర్‌ను గురువారం ఆయన ఆవిష్కరించారు. ఏదైనా రెండు సబ్జెక్టులతో ఏదైనా సైన్స్ గ్రాడ్యుయేషన్ చేసిన విద్యార్థులంతా ఈకోర్సులో ప్రవేశం పొందవచ్చునన్నారు. ఈనెల 4వతేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. జియో ఇన్ఫర్మేటిక్స్ చేసిన విద్యార్థులకు పరిశోధనలలోనూ, ఉద్యోగ, ఉపాధిల్లోనూ అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. వివరాలకు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌ను సంప్రదించాలన్నారు.

మతం పేరు చెప్పి మోసంచేసే నాయకులను నమ్మకండి

● ఎన్డీయే కూటమి బీజేపీ అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి

అనపర్తి, మే 2: మతం పేరు చెప్పి కొందరు నాయకులు మోసాలకు పాల్పడతారని అటువంటి నాయకులను నమ్మవద్దని కులమతాలకు అతీతంగా సేవచేసే నాయకులే అన్ని వర్గాలకు చేరువవుతారని అనపర్తి నియోజకవర్గ ఎన్డీయే కూటమి బీజేపీ అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం అనపర్తిలోని ఎస్ఎస్ఆర్ కళ్యాణ మండపంలో నియోజకవర్గ పాస్టర్ల ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 ఎన్నికలకు ముందు బైబిల్ పట్టుకుని ముందుకొచ్చిన జగన్ కుటుంబం క్రైస్తవులను మోసగించిందన్నారు. 2019 ఎన్నికలలో హిందువులను ఏమార్చేందుకు గంగానదిలో స్నానమాచరించి హిందువుగా మతం మార్చుకుంటానని మరలా మోసంచేసిన వ్యక్తి జగన్‌రెడ్డి అని అన్నారు. ఆంధ్రరాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని క్రైస్తవ సోదరులు ఎన్డీయే కూటమికి సహకరించాలని అన్నారు. రాజ్యాంగాన్ని పరిరక్షిస్తూ భారతదేశ లౌకికవాదాన్ని కాపాడుతూ ముందుకు సాగుతానని అన్నారు. మరో అతిథిగా విచ్చేసిన ఎంపీ అభ్యర్థిని పురందేశ్వరి తనయుడు హితేష్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అని నమ్మిన ఎన్టీఆర్ వారసులుగా మీ ముందుకు వచ్చామని క్రైస్తవ సోదరులు ఎన్డీయే కూటమిని ఆదరించాలని కోరారు. అనంతరం పాస్టర్లు నల్లమిల్లి, హితేష్‌లను ఘనంగా సత్కరించారు. నాలుగు మండలాలకు చెందిన పాస్టర్లు పాల్గొన్నారు.

మహేంద్రవాడలో మనోజ్‌రెడ్డి ఇంటింటా ప్రచారం

అనపర్తి మండలం మహేంద్రవాడలో ఎన్డీయే కూటమి బీజేపీ అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తనయుడు మనోజ్‌రెడ్డి తండ్రి విజయం కోరుతూ గ్రామంలో ప్రచారం నిర్వహించారు. కూటమి అధికారంలోకి వస్తే ప్రజలకు చేకూరే మేలును వివరిస్తూ ఆయన ప్రచారం నిర్వహించారు. ఆయన వెంట టీడీపీ బీజేపీ జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

దొడ్డిగుంటలో టీడీపీలో 11 కుటుంబాలు చేరిక

రంగంపేట, మే 2: మండలంలోని దొడ్డిగుంట గ్రామానికి చెందిన పలువురు వైసీపీ నుంచి



వడిశలేరులో టీడీపీలో చేరిన వైసీపీ నాయకులకు కండువాలు వేసి ఆహ్వానిస్తున్న రామకృష్ణారెడ్డి

టీడీపీలో చేరారు. గురువారం వడిశలేరులో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆళ్ళ గోవింద్ నివాసంలో జరిగిన సమావేశంలో దొడ్డిగుంట గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు దూళ్ళ దసరబాబు, బోడ సుబ్బారావు, ఆలపు అబ్బులు, దారా సూర్యప్రకాష్, కల్హూరి రాజేష్, 11 కుటుంబాలకు చెందిన సభ్యులు టీడీపీలో చేరారు. అలాగే రంగంపేటలో వైసీపీ నుంచి సీనియర్ నాయకులు పోతుల బుల్లి వీరన్నచౌదరి, 25 కుటుంబాల సభ్యులు అనపర్తి నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. బీజేపీ కన్వీనర్ ములగపాటి శివరామకృష్ణంరాజు, సాయిరాం పాల్గొన్నారు.

రంగంపేటలో మహాలక్ష్మి ఎన్నికల ప్రచారం

రంగంపేటలో గురువారం అనపర్తి నియోజక వర్గ ఎన్డీయే ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సతీమణి నల్లమిల్లి మహాలక్ష్మి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఉండవిల్లి గిరిబాబు, బలిరెడ్డి దుర్గాప్రసాద్, ప్రసాద్,పోతుల వీరన్న, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

జీతం అడిగితే.. ఉపాధి గాలిలో..

● అడకత్తెరలో రైల్వే మహిళా కార్మికులు
● ఒప్పందమే లేకుండా 3 నెలలు శ్రమ దోపిడీ
● 'ఆంధ్రజ్యోతి' కథనంతో కదిలిన యంత్రాంగం



హెచ్ఐ ఆఫీస్ వద్ద కార్మికుల పడిగాపులు

రాజమహేంద్రవరం, మే2(ఆంధ్రజ్యోతి): రైల్వే మహిళా పారిశుధ్య కార్మికుల ఉపాధిని అధికారులు గాలిలో పెట్టారు. 5 నెలల నుంచీ జీతాలు లేకపోవడంతో బుధవారం (మే1న) వారు నిరసన తెలుపుతూ విధులను బహిష్కరించిన విషయం విధితమే. అప్పటికీ అధికారుల నుంచి సరైన స్పందనలేదు. దీంతో ఉపాధి పోతుందన్న భయంతో గురువారం ఉదయం 5గంటలకే హెచ్ఐ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. విధులు కేటాయించేదిలేదని ఆయన చెప్పడంతో గంటలపాటు అక్కడే కార్మికులు పడిగాపులు పడ్డారు. అయినా కనికరం లేకపోవడంతో వెనుదిరిగారు. వీరికి ఇద్దరు కాంట్రాక్టర్లు కలిపి ఐదునెలల జీతం బకాయి ఉన్నారు. కార్మికుల జీతాలకు సంబంధించి ఇక్కడి హెచ్ఐ కార్యాలయం నుంచే విజయవాడ సీనియర్ డీఈఎన్‌హెచ్ఎంకి బిల్లులు వెళతాయి. పాత కాంట్రాక్టరు రెండు నెలల జీతం ఇవ్వాలి. తర్వాత వచ్చిన కొత్త కాంట్రాక్టరు వీరితో మూడు నెలలపాటు పని చేయించుకున్నారు. ఆ కాంట్రాక్టరు అసలు రైల్వేతో ఒప్పందమే చేసుకోకుండా వీరిని వినియోగించుకున్నారు. రైల్వే ఆయనకు ఎల్‌వోఏ మాత్రమే ఇచ్చింది. ఒప్పందం కాకుండానే ఈ కార్మికులతో పని చేయించేసుకున్నారు. ఇప్పుడు ఆ కాంట్రాక్టరు నుంచి కార్మికులకు రావాల్సిన బకాయిలపై స్థానిక అధికారులు కూడా చేతులెత్తేశారు. కాంట్రాక్టర్ ఎక్కడ ఉన్నాడో తమకు సరైన సమాచారం లేదన్నారు. ఆ కాంట్రాక్టరుకు సంబంధించిన సూపర్‌వైజర్లు, షిఫ్ట్ ఇన్‌చార్జిలు కూడా ఇక్కడి నుంచి జారుకున్నారు. సెంట్రల్ లేబర్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి ప్రధాన్‌కి కార్మికులు ఫిర్యాదు అందజేయగా.. ఈనెల 15న రావాలని చెప్పారు. అప్పటివరకూ తమ జీతం, విధుల సంగతి ఏమిటని కార్మికులు అభ్యర్థించగా ఆ అధికారి నుంచి సమాధానం కరువైంది. తమ ఉన్నతాధికారి అయిన సీనియర్ డీఈఎన్‌హెచ్ఎం దృష్టికి సమస్యను తీసుకెళ్లామని ఈ కార్మికుల కంట్రోలింగ్ అధికారి అయిన రైల్వే హెల్త్ ఇన్‌స్పెక్టర్ శ్రీరాములు చెప్పారు. శుక్రవారం సాయంత్రానికి పాత కాంట్రాక్టరు ఇవ్వాల్సిన రెండు నెలల వేతనం వచ్చే అవకాశం ఉందన్నారు. కొత్త కాంట్రాక్టరు బకాయి ఉన్న 3 నెలల జీతంపై మాత్రం తాను భరోసా ఇవ్వలేనని చేతులెత్తేశారు. మరి ఇన్ని నెలలూ పని చెలా చేయించుకున్నారనే ప్రశ్నకు సమాధానంలేదు. కాగా పాత కాంట్రాక్టరు ఇవ్వాల్సిన జీతాల బిల్లు విజయవాడలోని సీనియర్ డీఈఎన్‌హెచ్ఎం వద్ద 4 నెలల నుంచీ పెండింగ్‌లో ఉండగా.. కొత్త కాంట్రాక్టరుకు సంబంధించి ఇంకా ఇక్కడి నుంచి బిల్లు వెళ్లలేదు.

● 'ఆంధ్రజ్యోతి' కథనంతో కదలిక

38 మంది రైల్వే మహిళా పారిశుధ్య కార్మికుల ఇక్కట్లపై 'రైల్వే మహిళా కార్మికుల కన్నీరు' శీర్షికన బుధవారం ప్రచురితమైన వార్తకు అధికారుల్లో కదలిక వచ్చింది. సెంట్రల్ లేబర్ ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారి ప్రధాన్ హెచ్ఐ శ్రీరాములుకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకున్నారు. ఆర్‌పీఎఫ్ ఇంటెలిజెన్స్ కూడా ఈ విషయంపై ఆరా తీసింది. విజయవాడలోని డీఆర్ఎం కార్యాలయం సైతం స్పందించిందని సమాచారం.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

FLAT FOR SALE
నిడదవోలు, గాంధీనగర్, లయన్స్ కంటి ఆసుపత్రి రోడ్ సూర్య రెసిడెన్సీ నందు డబుల్ బెడ్‌రూం ఫ్లాట్ E/F అమ్మకమునకు కలదు. 25L
Negotiable Contact no : 9441037735.
Ajd:177181

4 Lines CLASSIFIED Rs.230/- Only



రాజమండ్రి : ఊర్వశి
కాకినాడ : ఆనంద్‌సినిమాస్
కాకినాడ : దేవిసినిమాస్
కాకినాడ : లక్ష్మీటాకీస్
రామచంద్రపురం : VPC కాంప్లెక్స్
మండపేట : సప్తగిరి
పిఠాపురం : సత్య
రావులపాలెం : అక్షర
పెద్దాపురం : లలిత
అమలాపురం : లక్ష్మీ
జగ్గంపేట : కృష్ణవేణి
మలికిపురం : పద్మజ
అన్నవరం : NVR మల్టీప్లెక్స్
రాజానగరం : రాజగోపాల్
ఏలేశ్వరం : వీరేశ్వర

రాజమండ్రి : శ్యామల
కాకినాడ : ఆనంద్‌సినిమాస్
కాకినాడ : దేవిసినిమాస్
అమలాపురం : రమా
మండపేట : విజయమహల్
పిఠాపురం : పూర్ణ
పెద్దాపురం : వీరభద్ర
రామచంద్రపురం : అన్నపూర్ణ
తాటిపాక : శ్రీనివాస
జగ్గంపేట : నాగేశ్వర
కొత్తపేట : సత్యచంద్ర
గోకవరం : శ్రీనివాస
ఏలేశ్వరం : జయశ్రీ
మలికిపురం : శంకర్
రావులపాలెం : వెంకటేశ్వర
ద్రాక్షారామం : సూర్యసినీమ్యాక్స్
రాజానగరం : పార్చ్యూన్‌ఫోర్‌సినిమాస్
సామర్లకోట : జయలక్ష్మీ
తుని : రామ
నీలపల్లి : శ్రీసత్య
ముమ్మిడివరం : వెంకటేశ్వర
కిర్లంపూడి : సూర్యరమ
కడియం : వెంకటసూర్య
అన్నవరం : NVR మల్టీప్లెక్స్
గొల్లప్రోలు : గోవిందమహల్
నామవరం : వీఎస్‌మహల్
రంపచోడవరం : లలిత
లక్కవరం : శ్రీవేణుగోపాల్
కత్తిపూడి : సత్యనారాయణ
గొల్లలమామిడాడ : శ్రీనివాస
రాయవరం : రాయల్‌టాకీస్
చింతూరు : ఓమ్‌నవయుగ
అనపర్తి : సూర్యశ్రీ
అంగర : భీమేశ్వర
కాట్రేనికోన : పరమేశ్వర

నేడే విడుదల



రాజమండ్రి : రంభ
కాకినాడ : ఆనంద్ సినిమాస్
కాకినాడ : తిరుమల
కాకినాడ : లక్ష్మీటాకీస్
అమలాపురం : వెంకటరమణ
మండపేట : రాజరత్న
పిఠాపురం : అన్నపూర్ణ
పెద్దాపురం : శోభ
రావులపాలెం : పద్మశ్రీ
రామచంద్రపురం : సూర్యసినిమ్యాక్స్
తాటిపాక : వెంకటేశ్వర
జగ్గంపేట : రాజావేణి
మలికిపురం : వెంకటనారాయణ
కొత్తపేట : లక్ష్మీనారాయణ
సామర్లకోట : విఘ్నేశ్వర
అన్నవరం : NVR మల్టీప్లెక్స్
ముమ్మిడివరం : కృష్ణా
యానాం : పద్మ

తమన్నా, రాశీఖన్నా నటించిన హర్రర్, కామెడీ ఎంటర్‌టైనర్



ఏజెన్సీ సమాచారం

పోలింగ్ స్టేషన్లను సందర్శించిన అడిషనల్ ఎస్పీ

మోతుగూడెం, మే 2: మోతుగూడెం పోలీస్‌స్టేషన్ పరిధిలోని అన్ని పోలింగ్ స్టేషన్‌లను చింతూరు అడిషనల్ ఎస్పీ రాహుల్ మీనా సందర్శించారు. ఎన్నికల నేపథ్యంలో ఆయా గ్రామాల్లో మీటింగ్ నిర్వహించి ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించడానికి ప్రజలు సహకరించాలన్నారు. ఎవరైనా ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘిస్తే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభాలు పెట్టడానికి ఎవరైనా ప్రయత్నిస్తే వారిపై కూడా కేసులు నమోదు చేస్తామన్నారు. అక్రమంగా నగదు తరలించడం, మద్యం అమ్మడం వంటివి చేయకూడదన్నారు. అనంతరం తులసిపాక, కొత్తపల్లి, గూడూరు, తూలుకొండ, సుకుమామిడి, మోతుగూడెం, ఫోర్‌బై గ్రామాలను సందర్శించారు. ప్రతి ఊరిలోను యువకులకు వాలీబాల్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ ఎన్నికల కోడ్ వచ్చిన తరువాత మోతుగూడెంపోలీస్‌స్టేషన్ పరిధిలో అల్లర్లు సృష్టించే వారు సుమారు 100 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేశామని, 20 అక్రమ మద్యం, గంజాయి కేసులు నమోదు చేశామన్నారు. ఆయన వెంట చింతూరు సీఐ గజేంద్రకుమార్, మోతుగూడెం ఎస్ఐ గోపాలరావు ఉన్నారు.

అప్పులబాధ తాళలేక యువకుడి ఆత్మహత్య

● సీతాపురం గ్రామంలో ఘటన


మృతి చెందిన సతీష్

ఎటపాక, మే 2 : అప్పుల బాధ తాళలేక ఓ యువకుడు పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన అల్లూరి జిల్లా ఎటపాక మండలం సీతాపురం గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సిలిగం సతీష్ (31) ఇటీవల గ్రామంలో కొందరివద్ద రూ.4లక్షల వరకు అప్పు చేశాడని, దాంతో అప్పులు ఇచ్చిన వ్యక్తులు చెల్లించాలని కొన్ని రోజులుగా ఒత్తిడి చేస్తూ ఉన్నారని తెలిపారు. అప్పుల వారి ఒత్తిడి తాళలేక సతీష్ బుధవారం సాయంత్రం పురుగుల మందు తాగాడు. అయితే చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. అప్పులు ఒత్తిడి చేసిన ఇద్దరి వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

టీడీపీకి సంక్షేమం- అభివృద్ధి రెండు కళ్లు

ఎటపాక, మే 2 : టీడీపీకి ప్రజా సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు లాంటివని టీడీపీ నాయకులు పాటిచలపతి, నలజాల శ్రీకాంత్ అన్నారు. ఎటపాక మండలంలో నెల్లిపాక, ఎటపాక, గన్నవరం, తోటపల్లి, తదితర గ్రామాల్లో కూటమి నాయకులు ఎన్నికల ప్రచారంను నిర్వహించారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో కూటమి అభ్యర్థు లైన కొ త్తపల్లి గీత, మిరియాల శిరీషాదేవీలను గెలిపించాలని అభ్యర్థించారు. కూటమి నాయకులు పాటి సంపత్, బొల్లా ప్రసాద్, వల్లభనేని కిషోర్, కంటే నందు, బాచినేని శ్రీకాంత్, బొల్లా పుల్లయ్య, కరి అశోక్, ములిశెట్టి శ్రీమన్నారయణ, ఏసుపాక బాబు, గంధం జయమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

మోతుగూడెంలో ఇంటింటా ప్రచారం

మోతుగూడెం: చింతూరు మండలం గూడూరు గ్రామ పంచాయతీ పరిధిలోని తూలుగొండ గ్రామం 365 బూత్‌లో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మిరియాల శిరీషదేవి, బీజేపీ ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి గీత గెలుపు కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మాజీ మండల అధ్యక్షుడు ఓమిళ్ళనేని రామారావుచౌదరి, ప్రధాన కార్యదర్శి, యూనిట్ ఇన్‌చార్జ్ మల్లెల వెంకటేశ్వరరావు, క్లస్టర్ ఇన్‌చార్జ్ ఓబిళ్ళనేని నరసింహారావు, బూత్ ఇన్‌చార్జ్ వెట్టి భీమరాజు, బంధం బ్రహ్మయ్య, కుంజ లక్ష్మయ్య పాల్గొన్నారు.

చింతూరు: తెలుగుదేశం, బీజేపీ బిజెపి, జనసేన కూటమి నాయకులు గురువారం చింతూరులో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కూటమి ఎన్నికల మేనిఫెస్టో కరపత్రాలను వారు ఇంటింటా పంపిణీ చేశారు. అనంతరం కూటమి విజయంతోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యపడుతుందని ఓటర్లకు వివరించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు డీవీఎస్ రమణారెడ్డి, టీడీపీ నాయకులు సురేష్ చౌదరి, పసుపులేటి సాల్మన్‌రాజు, మూర్తి, మల్లెల లక్ష్మణరావు, పొడియం సావిత్రి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

వై.రామవరం: మండలంలోని ఎన్డీఏ కూటమి కార్యకర్తలు, నాయకులు గురువారం ప్రచార వాహనం ద్వారా ఇంటింటా ప్రచారం చేపట్టారు. యార్లగడ్డ, వై.రామవరం, చింతకర్రపాలెం, దేవరమడుగుల తదితర గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి బీజేపీ అరకు పార్లమెంటు అభ్యర్థిని కొత్తపల్లి గీత, రంపచోడవరం టీడీపీ అభ్యర్థిని మిరియాల శిరీషదేవిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. టీడీపీ మండల అధ్యక్షుడు పల్లాల వెంకటరమణారెడ్డి, బీజేపీ, జనసేన, టీడీపీ నాయకులు కడబాల ప్రకాశ్, కాంతారెడ్డి, పుష్పరాజు పాల్గొన్నారు.

పెన్షన్‌దారులను వేధిస్తున్న ప్రభుత్వం

రాజవొమ్మంగి మే 2: మేనెల పెన్షన్‌లను పెన్షన్‌దారుల బ్యాంక్ ఖాతాలలో జమచేసి లబ్ధిదారులను వైసీపీ ప్రభుత్వం బ్యాంక్‌ల చుట్టూతిప్పి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని టీడీపీ మండలాధ్యక్షుడు గొల్లపూడి పెద్దిరాజు అన్నారు. గురువారం రాజవొమ్మంగిలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో టీడీపీ మండలాధ్యక్షుడు గొల్లపూడి పెద్దిరాజు మాట్లడుతూ సచివాలయ వ్యవస్థ ద్వారా లబ్దిదారులకు ఇంటి వద్ద పెన్షన్‌లు ఇచ్చే అవకాశం ఉన్న పెన్షన్‌దారులను బ్యాంక్‌ల చుట్టూ తిప్పి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు.

ఓట్ల కోసం లేనివి ఉన్నట్టుగా వైసీపీ కరపత్రాలు

రాజవొమ్మంగి మే 2: వైసీపీ ప్రభుత్వంలో రాజవొమ్మంగి మండలంలో చాలా అభివృద్ధి చేశాం అంటూ వైసీపీ నేతలు పంపిణీ చేస్తున్న ఎన్నికల కరపత్రాల్లో చేయని పనులు చేసినట్టుగా పేర్కొన్నారని టీడీపీ మండలాధ్యక్షుడు గొల్లపూడి పెద్దిరాజు అన్నారు. మండలంలో 16 సచివాలయ భవనాలు నిర్మించామని కరపత్రాల్లో ఉందని, చాలా గ్రామాల్లో భవన నిర్మాణాలు ఎప్పుడో నిలిచిపోయాయని పెద్దిరాజు అన్నారు. నాణ్యత లేకుండా కొన్ని భవనాలు పూర్తి చేశార న్నారు. పోలవరం నిర్వాసితులకు ఐదు లక్షలు నష్టపరిహారం ఇస్తామని 2019 ఎన్నికలకు ముందు ఎమ్మెల్సీ అనంతబాబు, ఎమ్మెల్యే ధనలక్ష్మిలు హామీ ఇచ్చారని ఇప్పుడు ఏ మొఖం పెట్టుకొని ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు.

గణితశాస్త్రంలో రెండు సర్టిఫికెట్ కోర్సులు

రాజమహేంద్రవరం అర్బన్, మే 2 : రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో 2024-25కి సంబంధించి గణితశాఖ కొత్తగా రెండు సర్టిఫికెట్ కోర్సులు ప్రారంభిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్ర ఆర్‌కే తెలిపారు. గురువారం ఈ కోర్సులకు సంబంధించిన కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. మ్యాథమెటిక్స్ ఫర్ మిషన్ లెర్నింగ్, మాట్‌ల్యాబ్‌లో నైపుణ్యం అనే సర్టిఫికెట్ కోర్సులు ప్రవేశపెడుతున్నామని ఆయన తెలిపారు. విద్యార్థులు తమ నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ఇవి ఎంతో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. కళాశాల గణితశాఖ అధ్యక్షుడు చంద్రశేఖర్, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

టవల్‌కు, పార్టీ కండువాకు తేడా తెలియదా

● మాజీ మంత్రి విమర్శలు సరికాదు

గోకవరం, మే2: టవల్(తువాలు)కు, పార్టీ కండవాకు తేడా తెలియకుండా మాజీ మంత్రి తోట నరసింహం ప్రతిపక్ష పార్టీయైన టీడీపీపై విమర్శలు చేయడం సరికాదని స్థానిక టీడీపీ నాయకులు ధ్వజమెత్తారు. మాజీ మంత్రి నరసింహం ఇటీవల ఓ చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో గోకవరం మండలంలో వైసీపీ నుంచి టీడీపీలోకి జరుగుతున్న వలసలన్నీ బలవంతంగానూ, ఆపార్టీలో వాళ్లకే మళ్లీ మళ్లీ టీడీపీ కండువాలు కప్పుతున్నారంటూ చులకన భావంతో మాట్లాడడంపై స్థానిక టీడీపీ నాయకులు స్పందించారు. ఈసందర్భంగా గోకవరంలో టీడీపీ నాయకుడు గాజింగం సత్తిబాబు స్వగృహంలో గురువారం ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేసంలో టీడీపీ నాయకులు దాసరి సతీష్, బది రెడ్డి బాబి, పెద్దాడ వెంకన్నదొర మాట్లాడారు. ఎంతో రాజకీయ అనుభవం ఉన్న మాజీ మంత్రి నరసింహం స్థానికంగా జరుగుతున్న రాజకీయ పరిణామాలపై ఏమాత్రం అవగాహన లేకుండా మాట్లాడడం చూస్తుంటే ఆశ్చర్యమేస్తుందన్నారు. గతనెల 30న గోకవరం గ్రామానికి చెందిన సీనియర్ వైసీపీ నాయకుడు దాసరి సతీష్ ఆధ్వర్యంలో వైసీపీకి చెందిన 200 కుటుంబాలు ఆపార్టీని వీడి టీడీపీలోకి జరిగిన చేరికలంతా బలవంతపు చేరికలంటూ నరసింహం ఆరోపించడం ఆయనకు రాజకీయ పరిజ్ఞానం ఏపాటిగా ఉందో తెలియ జేస్తుందన్నారు. సతీష్ చేరిక సమయంలో తాము పసుపు టవల్‌ను ధరించి ఉంటే ఆవిషయం తెలుసుకోకుండా టీడీపీ వాళ్లే పార్టీ కండువాలను కప్పుకున్నారంటూ మాట్లాడ్డం సమంజసం కాదన్నారు.


రూరల్ మండలంలో ప్రచారం నిర్వహిస్తున్న గోరంట్ల



కాతేరులో ప్రచారం చేస్తున్న గోరంట్ల కుమార్తె శిరీష

రాష్ట్రాభివృద్ధి కూటమితోనే సాధ్యం

● ఎన్నికల ప్రచారంలో ఉమ్మడి అభ్యర్థి గోరంట్ల బుచ్చయ్యచౌదరి

కడియం/ రాజమహేంద్రవరంరూరల్, మే 2: అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగేలా వారు అభివృద్ధి చెందే విధంగా ఉమ్మడి మేనిఫెస్టో ఉందని, ఆంధ్రప్రదేశ్‌ను నవ్యాంధ్రప్రదేశ్‌గా మార్చాలంటే టీడీపీ, జనసేన, బీజేపీ కూటమితోనే సాధ్యం అని ఉమ్మడి అభ్యర్థి గోరంట్ల బుచ్చయ్యచౌదరి అన్నారు. రాజమహేంద్రవరంలో శాటిలైట్‌సిటీలో గురువారం టీడీపీ, జనసేన, బీజేపీ నాయకుల సారథ్యంలో గోరంట్ల బుచ్చయ్యచౌదరి ఇంటింటి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గోరంట్ల మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన సూపర్‌సిక్స్ పథకాలను వివరించారు. ఒక్క చాన్స్ అంటూ అవకాశం ఇస్తే గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అనివిధాలా నాశనం చేశారన్నారు. పేద వారిని పథకాల పేరుతో మోసంచేసి వారిని నట్టేట ముంచారన్నారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని స్పష్టంగా తెలుస్తుందన్నారు. ప్రజల ఆశీర్వాదంతో కూటమి అధికారంలోకి రాబోతుందని, పేదవారిని అన్నివిధాలా ఆదుకోవడమే కూటమి లక్ష్యం అన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుపైనా, ఎంపీ అభ్యర్థినిగా పోటీ చేస్తున్న దగ్గుబాటి పురందేశ్వరికి బీజేపీ కమలం గుర్తుపైనా ఓటేసి విజయం చేకూర్చాలని గోరంట్ల విజ్ఞప్తి చేశారు.

● కాతేరు గ్రామంలో కూటమి అభ్యర్థి గోరంట్ల బుచ్చయ్యచౌదరి కుమార్తె కంఠమనేని శిరీష టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ప్రజాగళం పేరిట ఉమ్మడి మెనిఫెస్టో విడుదల సందర్భంగా చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. బడుగు బలహీన వర్గాలను నమ్మించి మోసం చేసిన ప్రభుత్వం వైసీపీ అన్నారు. ఎస్సీ ఎస్టీలకు సంబంధించి 27 పథకాలను జగన్ రద్దు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మజ్జి పద్మ, గంగిన హనుమంతరావు, నున్నా కృష్ణ, బిక్కిన సాంబశివరావు, గంగిన జాహ్నవి, పిల్లా తనూజ, ముత్తాబత్తుల విజయ, మద్ద మణి, జనసేన నాయకులు రాకుర్తి నాయుడు, తాతపూడి రాజేష్, షేక్ అమీనా, అరుణచౌదరి, బీజేపీ నాయకులు ఏనావు ఏసు, రామారావు, సురేష్, సూర్యకిరణ్, ఎంఆర్‌పీఎస్ నాయకులు కొల్లి సుందరం, మేకల సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.


శాటిలైట్ సిటీలో ప్రచారం నిర్వహిస్తున్న ఉమ్మడి అభ్యర్థి బుచ్చయ్యచౌదరి

సెబ్ నార్త్ స్టేషన్ పరిధిలో 48 మందికి రిమాండ్ : ఇన్‌స్పెక్టర్ నిక్సన్

రాజమహేంద్రవరం, మే 2(ఆంధ్రజ్యోతి): ఎన్నికల నేపథ్యంలో సెబ్ నార్త్ స్టేషన్ పరిధిలో ఇప్పటివరకూ నాటుసారాపై 228 కేసులు నమోదుచేసి 48 మందిని రిమాండ్‌కు తరలించామని ఇన్‌స్పెక్టర్ డా.ఎ.నిక్సన్ తెలిపారు. 4654లీటర్ల నాటుసారా, 200కిలోల బెల్లం, 20 కిలోల అమ్మోనియా, 13కిలోల ఈస్ట్, 3 వాహనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. 46,600 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశామన్నారు. అక్రమ మద్యంపై 164 కేసులు నమోదుచేసి 162 మందిని అదుపులోకి తీసుకున్నామన్నారు. బెల్టుషాపుల ద్వారా విక్రయిస్తున్న 160 లీటర్ల మద్యం, 1090 లీటర్ల బీరును స్వాధీనం చేసుకున్నామని ఆయన తెలిపారు. 240 మంది పాత నేరస్తులను బైండోవర్ చేశామన్నారు.

ఉమ్మడి అభ్యర్థులను గెలిపించండి

● జనసేన. టీడీపీ, బీజేపీ ఉమ్మడి బత్తుల బలరామకృష్ణ
● చైతన్య రథంపై రోడ్‌షో



రోడ్‌షోలో బత్తుల బలరామకృష్ణ,బత్తుల వెంకటలక్ష్మికి పూలమాలలు వేసి స్వాగతం పలుకుతున్న నాయకులు


రోడ్డు షోలో బత్తులకు విజయ తిలకం దిద్దుతున్న మహిళ

దివాన్‌చెరువు, మే 2 : ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో జనసేన. టీడీపీ, బీజేపీ ఉమ్మడి అభ్యర్థులను అత్యధిక మెజార్టీలతో గెలిపించాలని ఉమ్మడి పార్టీల నాయకులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాజానగరం నియోజకవర్గ ఎన్డీయే కూటమి అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ గురువారం మండలంలోని శ్రీకృష్ణపట్నం, కొండగుంటూరు, సంపత్‌నగర్, కొత్తతుంగపాడు, పాతతుంగపాడు, రాధేయపాలెం గ్రామాల్లో రోడ్ షో నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజలు ఆయనకు మంగళహారతులిచ్చి ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యేగా తనకు గాజు గ్లాసు గుర్తుపైన, ఎంపీగా పోటీచేస్తున్న దగ్గుబాటి పురందేశ్వరికి కమలం గుర్తుపైన ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని బత్తుల అభ్యర్థించారు. దీనిలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలు, కూటమి ఉమ్మడి మేనిఫోస్టో గురించి ప్రజలకు వివరించారు. ఇందుకు సంబంధిన కరపత్రాలను ప్రజలకు అందించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంగిశెట్టి చంటిబాబు, జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు కందుల బాబూరాయుడు, వంక మల్లిబాబు, మద్దిరెడ్డి చిన వెంకటేశ్వరరావు, బత్తుల త్రిమూర్తులు, బచ్చు ప్రసాద్, బోయిడి శ్రీనివాస్, పెమ్మనబోయిన వెంకటేష్, పేపకాయల విష్ణుమూర్తి, ఏగిశెట్టి రాజు, ఉల్లింకల లోవరాజు, మేడిశెట్టి శివరాం, రావిపాటి చిన్న, కొత్తపల్లి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

బత్తుల బలరామకృష్ణ రోడ్ షో

కోరుకొండ: జనసేన, టీడీపీ, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ చైతన్య రథంపై గురువారం రోడ్‌షో నిర్వహించారు. మహిళలు ఆయనకు హారతులు ఇచ్చి ఆశీర్వదించారు. బలరామకృష్ణను 50వేల మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. రోడ్‌షో రాజానగరం మండలంలోని కొండగుంటూరు, కొండగుంటూరుపాకల, నామవరం గ్రామాల్లో భారీ జన సమూహం మండుటెండను లెక్కచేయకుండా బలరామకృష్ణ రోడ్‌షోలో పాల్గొన్నారు. శ్రీకృష్ణపట్నం, భూపాలపట్నం, పుణ్యక్షేత్ర గ్రామాల్లో భారీ జన సమూహం బలరామకృష్ణ రోడ్‌షోకు స్వాగతం పలికారు. గుమ్మడికాయ దిష్టి తీశారు. హారతులు పట్టారు. ఆయనపై పూల వర్షం కురిపించారు. ఎన్నికల సమయం దగ్గర పడుతుండటంతో త్రిశూల వ్యూహంలో భాగంగా అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ సతీమణి బత్తుల వెంకటలక్ష్మి సీతానగరం మండలం ముగ్గళ్ళలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 13న జరిగే ఎన్నికల్లో గాజుగ్లాసు గుర్తుపై ఓటువేసి కూటమి ఉమ్మడి అభ్యర్థి బత్తుల బలరామకృష్ణను గెలిపించాలని ఇంటింటికి వెళ్లి కోరారు. ఈ ఇంటింటి ప్రచారంలో వీర మహిళలు, జనసైనికులు, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీతానగరం: వైసీపీ ఎన్ని కుట్రలు చేసినా కూటిమి అభ్యర్థి బత్తుల బలరామకృష్ణను గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని జనసేన కోఆర్డినేటర్ బత్తుల వెంకట లక్ష్మి అన్నారు. గురువారం ఆమె సీతానగరం మండలం, రఘుదేవపురం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అమెకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. కార్యక్రమంలో పెందుర్తి అచ్చుత రామారావు, తెలుగుదేశం, బీజేపీ, జనసేన నాయకులు కార్యకర్తలు వీరమహిళలు పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న బత్తుల బలరామకృష్ణ

కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

● పురందేశ్వరి కుమార్తె నివేదిత


మాట్లాడుతున్న పురందేశ్వరి కుమార్తె నివేదిత

రాజమహేంద్రవరం సిటీ, మే 2: కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని రాజమహేంద్రవరం కూటమి ఎంపీ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరి కుమార్తె నివేదిత, ఆమె భర్త అరుణ్‌లు అన్నారు. రాజమహేంద్రవరంరూరల్ మండలం ధవళేశ్వరంలో గాలి సుబ్బరాజు ఫౌండేషన్ చైర్మన్ సుబ్బరాజు ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులతో జరిగిన ఆత్మీయ సమావేశానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారిని సుబ్బరాజు సత్కరించారు. అనంతరం కార్మిక సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లారు. కూటమి అధికారంలోకి వచ్చాక కార్మిక సమస్యలు పరిష్కారానికి తమవంతు బాధ్యతగా కృషి చేస్తామని వారు చెప్పారు. రాజమహేంద్రవరం ఎంపీగా తనతల్లి దగ్గుబాటి పురందేశ్వరిని గెలిపించుకుంటామని కార్మికులు అన్నారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు, టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు, నాయీబ్రాహ్మణులు, ఏపీ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

రంపచోడవరంలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు

రంపచోడవరం, మే 2: రంపచోడవరం నియోజకవర్గంలో ఉద్యోగం చేస్తూ, ఎన్నికల విధులకు కేటాయించిన ఉద్యోగులు, అధికారులు తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకునేందుకు వీలుగా రంపచోడవరంలో ఫెసిలిటేషన్‌సెంటర్‌ను ఏర్పాటుచేశారు. ఈ మేరకు రంపచోడవరం రిటర్నింగ్ అధికారి ప్రశాంతకుమార్ ఒక ప్రకటన విడుదల చేశారు. స్థానికంగా ఉన్న బాలికల గురుకుల విద్యాలయంలో ఈ కేంద్రాన్ని ఈ నెల 4 నుంచి 7వరకూ నిర్వహిస్తారు. ఈ అవకాశాన్ని ఆయా ఎన్నికల సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మన్యంలో సెగలు

మోతుగూడెం, మే 2: మోతుగూడెం ఏజెన్సీలో ఎండలు మండిపోతున్నాయి. గురువారం తులసిపాకలో అత్యధికంగా 41 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైంది. ఉదయం నుంచి ఎండ ప్రభావం మొదలై సాయంత్రం వరకు కొనసాగుతుంది. వేడి ఉక్కపోతకు జనం అల్లాడిపోతున్నారు. మధ్యాహ్నం వేళలో రహదారులు నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి

Format C-1

Declaration about criminal cases

(As pr the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation * Ors. Vs. Union of India & Anr.)

Name and address of Candidate: ** Daggubati Purandheshwari, Wife of Dr. Daggubati Venkateswara Rao, D.No.85-37-5, Besides S.V. Function Hall, J.N. Road, Rajahmundry

Name of political party: **Bharatiya Janatha Party**

Independent candidates should write "Independent" here)

Name of Election: House of the People (Lok Sabha)

Name of Constituency: 8-Rajahmundry Parliamentary Constituency

I, **Daggubati Purandheshwari** (Name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

Sl No	Name of the Court	Case No. and dated	Status of case No.(s)	Section (s) of Acts concerned and brief description of offence (s)
1.	I Additional Judicial First Class Magistrate, Nellore	Cr.No 266/2021 of Kavali Rural Police station Dt. 21.11.2021	Under investigation	U/s 241, 143, 269, 271,188, 290 R/w. Sec.149 IPC of Kavali Rural Police station It is alleged that on 21.11.2021 at Siripuram Village Smt. Daggubati Purandheshwari along with others obstructed people and caused nuisance and violated the orders of Hon'ble High Court of Andhra Pradesh while S.I. Kavali Rural is discharging his duties.

(B) Details about cases of conviction for Criminal offences:- Nil

Sl No.	Name of Court & date (s) oforder (s)	Description of offence (s) & punishment imposed	Maximum Punishment Imposed
	Not applicable	Not applicable	Not applicable

In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

Sd/ Daggubati Purandheshwari

కూటమితోనే నాయీబ్రాహ్మణుల అభివృద్ధి

● టీడీపీ నాయీబ్రాహ్మణ నేతలు

రాజమహేంద్రవరం సిటీ, మే 2: టీడీపీ, జనసేన, బీజేపీ కూటమితోనే నాయీబ్రాహ్మణుల అభివృద్ధి సంక్షేమం సాధ్యమవుతుందని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి దాస్యం ప్రసాద్, తెలుగుయువత నగర ఆర్గనైజింగ్ సెక్రటరీ కందికొండ అనంత్, నగర అధ్యక్షుడు అలజంగి దేవుడులు అన్నారు. రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. జగన్ పాలనలో నాయీబ్రాహ్మణులకు చేసింది శూన్యమన్నారు. జగన్ ప్రజా సంకల్పయాత్రలో నాయీబ్రాహ్మణులకు చేసిన వాగ్దానాలు అధికారంలోకి వచ్చాక విస్మరించారని చెప్పారు. ఇటీవల జగన్ విడుదల చేసిన మేనిఫెస్టోలో కూడా నాయీబ్రాహ్మణులకు ఏ వరాలు ప్రకటించలేదన్నారు. తమ నాయకుడు 200 యూనిట్ల వరకూ విద్యుత్ బిల్లులు ఉచితం ప్రకటించడం ఆనందంగా ఉందన్నారు. 2014-19లో చంద్రబాబు 145 కోట్లతో ఫెడరేషన్ ద్వారా నాయీబ్రాహ్మణుల అభివృద్ధికి కేటాయించారని చెప్పారు. అదరణ పథకం ద్వారా నాయీబ్రాహ్మణులను ఆదుకున్నారని చెప్పారు. రాజమహేంద్రవరంలో 450 సెలూన్ షాపులు ఉన్నాయని అందరికీ కలిపి ఆదిరెడ్డి శ్రీనివాస్ విజయానికి కృషి చేస్తున్నామని చెప్పారు. ఈ సమావేశంలో తెలుగు యువత నగర కార్యదర్శి తాడి దుర్గాప్రసాద్, నాయీబ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర సభ్యుడు కోటిపల్లి చంద్రశేఖర్, జిల్లా సభ్యులు పెండ్యాల నాగేశ్వరరావు, కొర్రపల్లి నాగేశ్వరరావు, బలగం కిరణ్, సీనియర్ నాయకులు జామి వరప్రసాద్, పాలవలస లోకేష్, పెండ్యాల మహేష్ కుమార్, సమితి రూరల్ అధ్యక్షుడు పాతర్లపల్లి సురేష్, ప్రధాన కార్యదర్శి రాము పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న దాస్యం, కందికొండ, అలజంగి

ఆదర్శ కమ్యూనిస్టు 'చిట్టూరి'


రాజమహేంద్రవరం అర్బన్, మే 2 : ఆదర్శ కమ్యూనిస్టు చిట్టూరి ప్రభాకర్‌చౌదరి అని, ఆయన ఆశయాలను ప్రతిఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు, జట్లు లేబర్ యూనియన్ అధ్యక్షుడు కూండ్రపు రాంబాబు అన్నారు. గురువారం రాజమహేంద్రవరంలోని సీపీఐ కార్యాలయంలో చిట్టూరి ప్రభాకర్‌చౌదరి 3వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి వి.కొండలరావు, జట్ల సంఘం కార్యదర్శి సప్ప రమణ, నగర కార్యవర్గసభ్యులు, జట్ల సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే రాష్ట్రాభివృద్ధి

రాజమహేంద్రవరం ఎంపీ అభ్యర్థి గిడుగు రుద్రరాజు

ద్వారకా తిరుమలలో ఎన్నికల ప్రచారం

రాజమహేంద్రవరం సిటీ, మే 2: ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధించాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ఆ పార్టీ రాజమహేంద్రవరం ఎంపీ అభ్యర్థి గిడుగు రుద్రరాజు అన్నారు. గురువారం ఆయన జిల్లాలోని ద్వారకా తిరుమల (చిన్నతిరుపతి)లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత కలియుగ దైవం వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి మార్టిన్ లూథర్‌తో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా రైతులను, మహిళలను, ఉద్యోగులను, కార్మికులను, కూలీలను స్వయంగా కలిసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేయనున్న 9 గ్యారెంటీల కరపత్రాలను వారికి అందించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని వివరించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీలు నెరవేర్చాలంటే కాంగ్రెస్ అధికారంలోకి తీసుకురావాలన్నారు. అలాగే రాజమహేంద్రవరంలో కూడా రుద్రరాజు, సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి బోడా వెంకట్ ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రూరల్‌లో కాంగ్రెస్ అభ్యర్థి బాలేపల్లి మురళీధరరావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.


ద్వారకా తిరుమలలో ప్రచారం చేస్తున్న గిడుగు రుద్రరాజు


ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

తూర్పుగోదావరి

జిల్లా వార్తలు

శుక్రవారం 3 మే 2024 | 5



నగదు తీసుకునేందుకు వెళితే షాక్‌లు

నగదు తీసుకునేందుకు బ్యాంకులకు వెళ్లిన వృద్ధులు, మహిళలకు షాక్‌లు మీద షాక్‌లు తగిలాయి. లబ్ధిదారులకు సంబంధించి ఆయా బ్యాంకుల్లో ఉన్న ఖాతాల్లో సుమారు 50 శాతం వరకూ మనుగడలో లేనట్టు (ఇన్‌యాక్టివ్)గా బ్యాంకు సిబ్బంది చెబుతున్నారు. తిరిగి యాక్టివ్ చేయించుకునేందుకు రెండు ఫొటోలు, ఆధార్ కార్డు జిరాక్స్, పాన్‌కార్డు జిరాక్స్ తీసుకురావాలని వారు సూచిస్తున్నారు. లబ్ధిదారుల్లో 90 శాతం మందికి పాన్‌కార్డు ఉండదు. అటువంటి వారు తమకు లేదని చెప్పడంతో మిగిలిన పత్రాలు తీసుకురావాలని సూచిస్తున్నారు. మరోవైపు మే నెలకు పడిన పింఛన్ సొమ్ము రూ.3 వేలు డ్రా చేసుకునేందుకు ఫారాలు నింపి ఇచ్చిన వారికి మీ ఖాతా లో అంత నగదు లేదని, మీరు బ్యాంకు ఖాతా వాడనందున, కనీస నగదు లేకపోవడంతో చార్జీలు, రుసుములు పేరిట సొమ్ములు కట్ అయ్యాయని బ్యాంకు సిబ్బంది చెబుతుండడంతో ఆ సొమ్ముపైనే ఆధారపడిన లబ్ధిదారులు కన్నీటి పర్యంతమవుతున్నారు.



సొమ్మసిల్లి పడిపోయిన వృద్ధురాలు



బ్యాంక్ వద్ద వృద్ధుల వెయిటింగ్

రాజమండ్రి లోక్‌సభలో త్రిముఖమే



- దూకుడుగా కూటమి అభ్యర్థి
- ఓటర్లకు వీయని ఫ్యాను గాలి
- పురందేశ్వరికి బ్రహ్మరథం
- పాత పరిచయాలతో గిడుగు పయనం
- అనుభవలేమితో డాక్టర్ గూడూరి
- రసవత్తరంగా మారిన వ్యూహాలు

(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)

చారిత్రక రాజమహేంద్రవరం లోక్‌సభ ఎన్నికలు రసవత్తరంగా మారాయి. ఇక్కడి నుంచి కూటమి అభ్యర్థిగా ఎన్టీఆర్ కుమార్తె, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి బరిలో ఉండడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పోటీని రెట్టింపుచేసింది.. ఈనెల 13న జరగనున్న పోలింగ్‌లో తమ అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి లోక్‌సభకు మొత్తం 12 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. అయితే ప్రధాన పోటీ త్రిముఖమే. మొత్తం 12 మంది పోటీలో ఉన్నారు. ప్రధాన పోటీ మాత్రం టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి అభ్యర్థి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, వైసీపీ నుంచి రాజకీయాలకు కొత్త అయిన డా.గూడూరి శ్రీనివాస్, కాంగ్రెస్ అభ్యర్థిగా పీసీసీ మాజీ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్సీ గిడుగు రుద్రరాజు పోటీలో ఉన్నారు. రాజమహేంద్రవరం పార్లమెంట్ పరిధిలో ఏడు నియోజకవర్గాలు ఉన్నాయి. జిల్లాలో ఓటర్ల సంఖ్య 16,23,149 మంది ఉన్నారు. పురుషులు 7,92,317 మంది, మహిళలు 8,30,735 , థర్డ్ జెండర్ 97 మంది ఉన్నారు. రాజమహేంద్రవరం రూరల్ అత్యధిక ఓటర్లు, కొవ్వూరులో తక్కువ ఓటర్లు ఉన్నారు. జిల్లాలో పురుషులకంటే మహిళలే ఓటర్లు 38,418 మంది ఎక్కువగా ఉన్నారు. అన్ని నియోజకవర్గాలలోనూ మహిళలే ఎక్కువ. కూటమి అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరి ఎన్టీఆర్ కుమార్తె కావడం వల్ల ఆమెకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు.బుధవారం రాత్రి కడియంలో జరిగిన సంఘటనే దీనికి ఉదాహరణ. స్థానిక ఎన్టీఆర్ అభిమానులు ఆమెకు బెల్లంతో తులాభారం వేశారు. మూడు పార్టీలు కలిసి కూటమిగా పోటీ చేస్తుండడం వల్ల పురందేశ్వరి బలం బాగా పెరిగినట్టు రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. అధికార వైసీపీ మీద, ముఖ్యంగా సీఎం జగన్ వైఖరి పట్ల అన్ని వర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఇవన్నీ కూటమి అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరికి కలిసి వచ్చే అంశాలు. ఆమె ఇక్కడ ఎంపీగా గెలిస్తే కేంద్రం సహకారంతో బాగా అభివృద్ధి చేస్తారనే ప్రచారం ఉంది. ఇక వైసీపీ అభ్యర్థి గూడూరి శ్రీనివాస్ రాజకీయాలకు కొత్త. కొన్ని నెలల కిందటే ఆయన రాజకీయాల్లోకి వచ్చారు. మంచి డాక్టరే కావొచ్చు. కానీ రాజకీయ ఎత్తులు, వ్యూహాలు, ప్రజలను ఆకట్టుకునే విధానంలో వెనుకబడి ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది. పైగా చాలా చోట్ల వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థులు తమ ప్రచారంలో ఎంపీ అభ్యర్థి గురించి పెద్దగా ప్రచారం చేయడం లేదు. రాష్ట్ర విభజన తర్వాత ఉనికి కోల్పోయిన కాంగ్రెస్ మళ్లీ పుంజుకోవడానికి ప్రయత్నాలు చేస్తుంది.దీనిలో భాగంగానే పూర్తి స్థాయిలో అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీ బరిలో నిలిపింది. రాజమహేంద్రవరం లోక్‌సభకు పీసీసీ మాజీ ప్రెసిడెంట్ గిడుగు రుద్రరాజు పోటీలో ఉన్నారు.ఒక వ్యూహం ప్రకారం ఆయన కాంగ్రెస్ సంప్రదాయ ఓటర్లపై దృష్టి పెట్టారు. ప్రజలను ఆక ట్టుకుంటున్నారు.అంతేకాక జగన్ చెల్లెలు వైఎస్ షర్మిలారెడ్డి జగన్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్ పగ్గాలు చేపట్టిన సంగతి తెలిసిందే.ఆమె ప్రభావం కనిపిస్తోంది.ఆమె మూడు రోజుల కిందట ఇక్కడ రోడ్ షో కూడా చేశా రు.వీరిద్దరూ కలసి వైసీపీ ఓట్లకు గండికొట్టే పరిస్థితులు కనిపిస్తున్నా యి. వాటికి తోడు వామ పక్షాల మద్దతు ఉంది.

గత ఎన్నికల తీరు ఇలా..

తెలుగుదేశం పార్టీ ఏర్పడిన తర్వాత 1984 నుంచి 2019 వరకూ జరిగిన పది లోక్‌సభ ఎన్నికలలో టీడీపీ మూడు సార్లు, బీజేపీ రెండు సార్లు, కాంగ్రెస్ నాలుగు సార్లు, వైసీపీ ఒకసారి గెలిచింది. మొత్తం 10 ఎన్నికల్లో టీడీపీ -బీజేపీలు 5 సార్లు, కాంగ్రెస్, వైసీపీలు 5 సార్లు గెలిచాయి. ఈ సారి 11వ సారి జరిగే ఈ ఎన్నికల్లో టీడీపీ -జనసేన-బీజేపీ కూటమిగా పోటీ చేస్తుండగా, వైసీపీ ఒంటరిగా పోటీ చేస్తుంది. కాంగ్రెస్, వామపక్షాల సహ కారంతో పోటీ చేస్తోంది.మూడు పార్టీలు కూటమిగా ఏర్పడి పోటీ చేస్తుండడంతో అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరికి బలం పెరిగినట్టు అయింది.

అభ్యర్థులు వీరే..

అభ్యర్థి	పార్టీ	గుర్తు
దగ్గుబాటి పురందేశ్వరి	బీజేపీ	కమలం
గూడూరి శ్రీనివాస్	వైసీపీ	ఫ్యాన్
గిడుగు రుద్రరాజు	కాంగ్రెస్	హస్తం
పి.గణేశ్వరరావు	బీఎస్పీ	ఏనుగు
బి.బలరామకృష్ణ	ఎన్‌సీపీ	బకెట్
మేడా శ్రీనివాసరావు	ఆర్‌పీసీ	సిలిండర్
ఎన్.మోహనరావు	జేబీఎన్‌పీ	టార్చ్
జల్లి బాలనవీన	స్వతంత్ర	టెలిఫోన్
బీవీఎస్ఆర్ మూర్తి	స్వతంత్ర	బ్యాట్స్‌మెన్
కె.భానుచందర్	స్వతంత్ర	క్యాలిఫ్లవర్
ఎం. రత్నారావు	స్వతంత్ర	గరాటు
ఎస్.రాఘవేంద్రరావు	స్వతంత్ర	సీసీకెమెరా

1646 పింఛన్లు ఏమయ్యాయి?



రాజమహేంద్రవరంలో ఓ సచివాలయానికి పింఛన్ల కోసం వచ్చిన లబ్ధిదారులు

రాజమహేంద్రవరం మే2 (ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లాలో సామాజిక భద్రతా పింఛన్లతో వైసీపీ ప్రభుత్వం చెలగాటం ఆడుతోంది. పింఛను సొమ్ము కొంత పెంచామని చెబుతూ లబ్ధిదారుల్లో కోత పెడుతోంది. ఏదొక సాకుతో లబ్ధిదారుల సంఖ్యను తగ్గిస్తోంది. గత నెల తూర్పుగోదావరిలో 2,44,730 మంది పింఛను లబ్ధిదారులు ఉండగా ఈనెల ఆ సంఖ్య 2,43,084కి తగ్గించారు. 1,646 పింఛన్లను కోసేశారు. ఇక గురువారం పింఛనుదారులు బ్యాంకుల వద్ద పడినపాట్లు అన్నీఇన్నీ కావు. రాజమహేంద్రవరానికి చెందిన దార్ల సాయిలక్ష్మి గండేపల్లిలోని కూతురు ఇంటి వద్ద ఉంటున్నారు. బ్యాంకు అకౌంటు ఇక్కడ ఉంది. దీంతో పింఛనుకోసం ఆమె గురువారం ఉదయం బ్యాంకు వద్దకు రాగా ఆమె ఖాతా యాక్టివ్‌లో లేదు. దీంతో మళ్లీ అప్లికేషన్‌ని వేరొకరితో నింపించి బ్యాంకులో ఇచ్చారు. తీరా ఆమెకు సెల్‌ఫోన్ లేకపోవడంతో సమస్య మొదటికొచ్చింది.

నగరంలో నానా పాట్లు

రాజమహేంద్రవరం సిటీ, మే2 : రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ పరిధిలో 27,700 మంది పింఛనుదార్లు ఉన్నారు. వారందరికీ రూ.8,87,16,000 ప్రతినెల పింఛన్లు పంపిణీ చేస్తున్నారు. గురువారం 16 వేల 500 మందికి బ్యాంక్ ఖాతాల్లో మొత్తం రూ.2 కోట్ల 72 లక్షల నగదు జమచేశారు. అయితే చాలామందికి బ్యాంకు ఖాతాలు మనుగడలో లేకపోవడంతో నానా పాట్లు పడ్డారు. మిగిలిన పింఛనుదారులకు రాజమహేంద్రవరం నగరంలో 95 సచివాలయాల ద్వారా పంపిణీ చేపడుతున్నారు. వీరంతా ఎండలో వచ్చి తీసుకోవాల్సిన పరిస్థితి. గురువారం సచివాలయాల ద్వారా 11 వేల 200 మందికి రూ.6,51,16,000 నగదు పంపిణీ చేశారు.

ఎండలో... బ్యాంకుల వద్ద క్యూ

సీతానగరం/గోపాలపురం/తాళ్లపూడి/దేవరపల్లి, మే2: వైసీపీ ప్రభుత్వం పింఛనుదారులను రాజకీయావసరాల కోసం వాడుకునే ప్రయత్నం చేస్తోంది. మండుటెండల్లో రోడ్ల మీద, బ్యాంకుల చుట్టూ తిప్పుతోంది. ప్రతినెల ఒకటో తేదీన ఇవ్వాల్సిన పింఛన్లు ఈసారి రెండో తేదీన బ్యాంకు అకౌంట్లలో వేసింది. దీంతో పింఛనుదార్లు తమ ఖాతాలోంచి నగదు తీసుకునే క్రమంలో ఎన్నో పాట్లు పడ్డారు. ఉదయం బ్యాంకుకు వెళితే సాయంత్రం నాలుగు అయినా పింఛన్లు అందని పరిస్థితి ఎదురైంది. సీతానగరంలో 381 మందికి మాత్రం ఇంటింటికి వెళ్లి పంచాయతీ సిబ్బంది పింఛన్లు పంపిణీ చేశారు. ప్రతి గ్రామంలో కొందరు దివ్యాంగులు, వయోవృద్ధులకు ఇంటింటికి పంపిణీ చేశారు. గోపాలపురం మండలంలో కొందరికి బ్యాంకు ఖాతాలు మనుగడలో లేకపోవడంతో పింఛన్ ఏమైందో తెలియక ఆందోళన చెందారు. తాళ్లపూడి మండలంలోనూ దాదాపు ఇదే పరిస్థితి. బ్యాంక్ ఖాతాలు పునరుద్ధరణ చేసుకోవాలని, ఆధార్ లింక్ చేసుకోవాలంటూ బ్యాంకు అధికారులు చెప్పడంతో వృద్ధులంతా ఇబ్బందులుపడ్డారు. దేవరపల్లి మండలంలో పింఛన్ల కోసం పింఛనుదారులంతా బ్యాంకుల వద్ద క్యూకట్టారు. ఆయా బ్యాంకుల్లో కనీస సౌకర్యాలు మంచినీరు, టెంట్లు, కుర్చీలు వేయకపోవడంతో అన్ని బ్యాంకుల వద్ద పింఛన్‌దారులు అధిక సంఖ్యలో బారులతీరి ఉండడంతో మండుటెండలో అల్లాడిపోయారు.

పింఛన్.. కష్టాలు పెంచెన్

మండుటెండలో వడగాడ్పులు తట్టుకుంటూ కిలోమీటర్ల కొద్దీ ప్రయాణం, బ్యాంకుల వద్ద తమ వంతు వచ్చేవరకూ పడిగాపులు, మీ ఖాతాలు మనుగడలో లేవు, ఈ పత్రాలు తెస్తే ఆన్‌లైన్ చేసి అప్పుడు డబ్బులు ఇస్తామంటూ సిబ్బంది సమాధానం. మరికొందరికి మీ అకౌంట్‌లో పడిన సొమ్ముల్లో చార్జీలు, బ్యాంకు రుసుములు పోగా ఇంతే మిగిలింది అంటూ చెబుతుండడంతో లబ్ధిదారులకు ఏమీ అర్థంకాని పరిస్థితి. ఇంటింటికి పింఛన్లు ఇవ్వకుండా తమను తీవ్ర అగచాట్లకు గురిచేస్తున్నారంటూ వైసీపీ ప్రభుత్వ తీరుపై లబ్ధిదారుల ఆవేదన.. ఇవీ గురువారం ఉమ్మడి జిల్లాల్లో కనిపించిన దృశ్యాలు.

పండుటాకులపై జగన్ పగ

- వైసీపీ ఓటు అరాజకీయం
- బ్యాంకుల వద్ద ప్రత్యక్ష నరకం
- వృద్ధులు, దివ్యాంగుల ఆపసోపాలు
- సగం మంది ఖాతాలు ఇన్‌యాక్టివ్
- పింఛను సొమ్ములో చార్జీల పేరిట కోత
- వలంటీర్లతో తెర వెనుక రాజకీయం



పిఠాపురాన బ్యాంక్‌లో పింఛనుదారుల క్యూ

(పిఠాపురం)

ఎన్నికల వేళ వైసీపీ సర్కారు తెరతీసిన కొత్త డ్రామా పింఛను లబ్ధిదారులకు ప్రత్యక్ష నరకాన్ని చూపిస్తోంది. వలంటీర్ల ద్వారా ఇంటింటికీ పింఛన్ పంపిణీ చేయడం ద్వారా రాజకీయ లబ్ధి పొందాలనుకున్న జగన్ సర్కారుకు ఇది వరకే ఎన్నికల కమిషన్ షాక్ ఇచ్చింది. పంపిణీ బాధ్యతల నుంచి వలంటీర్లను తప్పించడంతో టీడీపీ, జనసేన పార్టీల కారణంగానే మీకు ఇంటింటికీ పింఛన్లు తెచ్చి ఇవ్వలేకపోతున్నామనే ప్రచారానికి ఏప్రిల్ నెలలో జగన్ సర్కారు, వైసీపీ నేతలు తెరలేపారు. సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటింటికీ పంపిణీ చేసే అవకాశం ఉన్నా ఆ విధంగా చేయకుండా గత నెలలో అందరినీ సచివాలయాలకు రమ్మని అక్కడ పంపిణీ చేపట్టారు. దీంతో వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ నెలలో ఈసీ సూచనలంటూ బ్యాంకు ఖాతాలకు నగదు జమచేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం లబ్ధిదారులను అగచాట్లకు గురిచేసింది. ఇప్పుడు మండుటెండలో చెమటలు కారుస్తూ లబ్ధిదారులు బ్యాంకుల వద్ద పడిగాపులు పడుతున్నారు. దీనికి టీడీపీ, జనసేన నాయకులే కారణమని చెప్పడం ద్వారా లబ్ధిపొందే ప్రయత్నాలు చేస్తున్నారు. గత నెలలో వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు పడ్డ ఇబ్బందులు చూసిన తర్వాతైనా ప్రభుత్వంలో కదలిక వచ్చి ఇంటింటికీ పంపిణీ చేస్తారని భావించినా ఓట్ల రాజకీయం మరోలా ఆలోచింపజేసిందనే విమర్శలున్నాయి.

కనీస ఏర్పాట్లు కరవు

పింఛను సొమ్ము తీసుకునేందుకు బ్యాంకుల వద్దకు భారీగా లబ్ధిదారులు తరలివస్తారని తెలిసినా కనీస ఏర్పాట్లు చేయకపోవడంతో వృద్ధులు, మహి ళలు బ్యాంకుల వద్ద మండుటెండలోనే పడిగాపులు పడ్డారు. పలువురు వడదెబ్బకు గురయ్యారు. వడగాడ్పులు వీస్తాయని, బయటకు రావొద్దని వాతావరణ శాఖ స్పష్టమైన హెచ్చరికలు జారీ చేయడంతో పాటు కలెక్టరు ప్రకటన జారీ చేసినా వృద్ధులను ఇలా మండుటెండలో తిప్పుతారా అని పలువురు మండిపడుతున్నారు. వారికి ఏమైనా అయితే బాధ్యత ఎవరిదని అంటున్నారు. మరోవైపు పలువురికి బ్యాంకు ఖాతాలు ఉన్నా సొమ్ములు జమకాలేదు. దీనికి ఎన్‌సీపీఐ (నేషనల్ పేమెంట్ పోర్టల్)తో ఆధార్ అనుసంధానం కాకపోవడం కారణమని బ్యాంకు సిబ్బంది చెబుతున్నారు. ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకువచ్చి బయోమెట్రిక్ వేయాలని సూచిస్తున్నారు. బ్యాంకుల వద్ద ఎలా నగదు డ్రా చేయాలి, ఉన్న ఇబ్బందులు, ఏయే పత్రాలు తీసుకురావాలి తదితర సమాచారాన్ని అందించేందుకు బ్యాంకు సిబ్బంది సతమతమయ్యారు. ఇక్కడ సచివాలయాల సిబ్బందిని అందుబాటులో ఉంచితే లబ్ధిదారులకు ఉపయోగకరంగా ఉండేదని పలువురు అభిప్రాయపడుతున్నారు.

ఇక్కడా రాజకీయమే

బుధవారం బ్యాంకులకు వచ్చి సొమ్ములు తీసుకోకుంటే వెనక్కిపోతాయని వలంటీర్లు (ప్రస్తుతం విధుల్లో ఉన్నవారు, రాజీనామా చేసిన వారు) చెప్పడంతో లబ్ధిదారులంతా ఒకేసారి బ్యాంకులకు వచ్చినట్టు చెబుతున్నారు. టీడీపీ, జనసేన పార్టీల కారణంగానే మీకు ఈ పరిస్థితి వచ్చిందంటూ వారు లబ్ధిదారుల వద్దకు వెళ్లి చెబుతున్నట్టు ఆరోపణలున్నాయి. కొన్ని మండలాల్లో నేరుగానే ఈ విధంగా ప్రచారం సాగించినట్టు సమాచారం. లబ్ధిదారుల అగచాట్లకు ప్రభుత్వ నిర్ణయం కారణం కాగా... దానికి టీడీపీ, జనసేనలను బాధ్యులను చేయడంపై ప్రతిపక్ష నేతలు మండిపడుతున్నారు. ఇలా ప్రచారాలు చేసిన వలంటీర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

గత నెల సాఫీగా.. ఈ నెల కుట్రతో..

(రాజమహేంద్రవరం-ఆంధ్రజ్యోతి)

మొన్నటి వరకు టార్గెట్ టీడీపీ.. ఇప్పుడు కూటమి.. ఇదే వైసీపీ పాలకులు అధికార దండం పట్టుకున్న నాటి నుంచీ సాగుతున్న రాజకీయ కక్ష కథా చిత్రమ్. రాజకీయ జగన్మాయా నాటకమ్. ఏదేమైనా టీడీపీపై బురదజల్లడం ఒకటే అంతిమంగా జగన్ లక్ష్యం. ఈ జాడ్యం చివరికి పింఛను తీసుకునే అవ్వాతాతల్నీ వదల్లేదు. ప్రభుత్వ పథకాల పంపిణీకి వలంటీర్లను ఎన్నికల సంఘం దూరం పెట్టిన విషయం తెలిసిందే. దీంతో మార్చి నెల పింఛన్లను గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది ద్వారా పంపిణీ చేశారు. ఇది సునాయాసంగా రెండ్రోజుల్లో పూర్తయింది. కానీ ఈ నెల పింఛను విషయంలో ప్రభుత్వం కుట్రపూరిత నిర్ణయం తీసుకుందనడంలో సందేహం లేదు. ఈ నెల సామాజిక భద్రత పింఛన్లను బ్యాంకుల ఖాతాల్లో జమచేస్తామని పాలకులు చెప్పారు. మార్చి, ఏప్రిల్ (మే 1 నుంచి పంపిణీ) నెల పింఛన్ల నడుమ నెల సమయం ఉంది. ఈలోపు పింఛను లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలపై కసరత్తు జరగలేదు. ఎన్ని ఖాతాలు ఆధార్‌కి అనుసంధానమై ఉన్నాయి?, ఎన్ని ఖాతాలు మూసేశారు, ఎన్ని ఖాతాల్లో లావాదేవీలు ఆగిపోయాయి. ఎన్ని సవ్యంగా పనిచేస్తున్నాయనే అంశాలను పట్టించు కోలేదు. ఐదేళ్ల బటన్ నొక్కుడు పరిపాలన సాగించిన జగన్‌కి ఆ విషయాలన్నీ తెలుసు. కానీ ముసలి ప్రాణాలతో చెలగాటమాడి ఆ పాపాన్ని బురదగా మార్చి టీడీపీపై చల్లి ఎన్నికల్లో లబ్ధి పొందాలనే కుట్రతోనే ఉద్దేశపూర్వకంగానే పింఛను లబ్ధిదారులను ఎండలో ఉక్కిరిబిక్కిరి చేసినట్టు పరిస్థితులు రుజువు చేస్తున్నాయి. ఈ కుట్రలో భాగంగా గత నెల కొందరు ప్రాణాలు కోల్పోయినా జగన్‌కి పట్టలేదు. ఇప్పటికే ఈ కుట్రను అర్థం చేసుకున్న లబ్ధిదారులు ఓటుతో సమాధానం చెప్పడానికి సిద్ధమవుతున్నారు.

నెట్ సెంటర్లకు కాసుల పంట

ఆత్రేయపురం: జాతీయ బ్యాంకుల వద్ద వృద్ధులు, పింఛన్ల నగదుకు గురువారం ఉదయం పడిగాపులు పడ్డారు. గంటల తరబడి వేచి ఉండి ఇబ్బందులుపడ్డారు. ఆధార్ లింక్, బ్యాంకు అకౌంట్ ఉన్న వారికి ఖాతాల్లో నగదు జమైంది. కానీ కొన్ని ఖాతాల్లో కనీస బ్యాలెన్స్ లేకపోవడంతో చార్జీల పేరిట కట్ చేసి మిగిలిన బ్యాలెన్స్ ఇచ్చారు. కొంతమంది పింఛన్‌దారులు నెట్ సెంటర్లకు వెళ్లి మినీ బ్యాంకుల్లో ఆధార్ కార్డు వేలి ముద్రతో నగదు తీసుకుంటున్నారు. ఆయా నెట్ సెంటర్లలో ఒక్కొక్క పింఛన్‌దారు నుంచి రూ.30 వసూలు చేయడంతో నెట్ సెంటర్లకు కాసుల పంట పండింది.



ఆత్రేయపురం ఐడీబీఐ బ్యాంక్ వద్ద వృద్ధుల పడిగాపులు

గోదారికి ఇరువైపులా అభివృద్ధి చేస్తా

రాజమహేంద్రవరం లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి గిడుగు

ప్రశాంతమైన జిల్లా తూర్పుగోదావరి.. అటువంటి జిల్లా వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది.. దీనికి అడ్డుకట్ట వేయాలి.. అఖండ గోదావరికి ఇరువైపులా చారిత్రక రాజమహేంద్రవరం, కొవ్వూరు పట్టణాలు ఉన్నాయి. వీటిని జంటనగరాలుగా అభివృద్ధి చేస్తే మరింత అభివృద్ధి చెందుతాయి. గుర్తింపు వస్తుంది.. ఈ ప్రాంతంలో టూరిజం అభివృద్ధికి అనుకూలత ఉంది. అవన్నీ చేయాలనేది నా లక్ష్యం. ప్రజలు కాంగ్రెస్‌ను విశ్వసిస్తున్నారు.. మళ్లీ పూర్వవైభవం వస్తుంది.. ఈ ఎన్నికల్లో గెలుపు నాదే అంటున్న రాజమహేంద్రవరం లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి గిడుగు రుద్రరాజుతో 'ఆంధ్రజ్యోతి ప్రతినిధి' చిట్‌చాట్.. - వివరాలు 8లో



గణితంలో సర్టిఫికెట్ కోర్సులు

రాజమహేంద్రవరం అర్బన్, మే 2 : రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో 2024-25కి సంబంధించి గణితశాఖ కొత్తగా రెండు సర్టిఫికెట్ కోర్సులు ప్రారంభిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్ర ఆర్‌కే తెలిపారు. గురువారం ఈ కోర్సులకు సంబంధించిన కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. మ్యాథమెటిక్స్ ఫర్ మిషన్ లెర్నింగ్, మాట్‌ల్యాబ్‌లో నైపుణ్యం అనే సర్టిఫికెట్ కోర్సులు ప్రవేశపెడుతున్నామని తెలిపారు. గణితశాస్త్రంలో విద్యార్థులు తమ నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ మేరకు విద్యార్థులు గమనించాలన్నారు. కళాశాల గణితశాఖ అధ్యక్షుడు చంద్రశేఖర్, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

228 సారా కేసులు 48 మందికి రిమాండ్

ఎస్ఈబీ ఇన్‌స్పెక్టర్ నిక్సన్

రాజమహేంద్రవరం, మే 2(ఆంధ్రజ్యోతి): ఎన్నికల నేపథ్యంలో సెబ్ నార్త్ స్టేషన్ పరిధిలో ఇప్పటివరకూ సారాపై 228 కేసులు నమోదు చేసి 48 మందిని రిమాండ్‌కు తరలించామని ఇన్‌స్పెక్టర్ డా.ఎన్.నిక్సన్ తెలిపారు. 4654 లీటర్ల సారా, 200 కిలోల బెల్లం, 20 కిలోల అమ్మోనియా, 13 కిలోల ఈస్ట్, 3 వాహనాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. 46,600 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశామన్నారు. అక్రమ మద్యంపై 164 కేసులు నమోదు చేసి 162 మందిని అదుపులోకి తీసుకున్నామన్నారు. బెల్టుషాపుల ద్వారా విక్రయి స్తున్న 160 లీటర్ల మద్యం,1090 లీటర్ల బీరును స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.240 మందిని బైండోవర్ చేశామన్నారు. మద్యం అక్రమ రవాణాపై నిఘా ఉంచామని తెలిపారు.



కడియం మండలం వేమగిరి వద్ద పర్యటన ఏర్పాట్లపై చర్చిస్తున్న పోలీసు అధికారులు

6న ప్రధాని మోదీ రాజమహేంద్రవరం రాక

కడియం, మే 2: ఎన్డీయే కూటమి ఆధ్వర్యంలో ఈనెల 6వ తేదీన వేమగిరి జాతీయ రహదారి పక్కన ఉన్న ఖాళీ స్థలంలో ప్రధాని మోదీ సభకు ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి.ఈ సభకు ప్రధాని మోదీ, టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ రానున్నట్టు రాజమహేంద్రవరం పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి కాశీ రాజు తెలిపారు. ఈ సభకు సంబంధించి అధికారులతో చర్చించారు. ఎంతమంది వస్తారు ? ఎన్ని కార్లు ? బస్సులు అనే విషయాలను తెలియజేశారు. ట్రాఫిక్ నియంత్రణ ఏర్పాట్లు పక్కాగా చేస్తామని ఐజీ అశోక్‌కుమార్ తెలిపారు. ఈ ముగ్గురు నేతలు వచ్చేందుకు అనువైన హెలిప్యాడ్ ప్రదేశాలను గురువారం ఏలూరు రేంజ్ ఐజీ అశోక్‌కుమార్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, జేసీ తేజ్‌భరత్ పరిశీలించారు. గతంలో ప్రధాని మోదీ 7వ తేదీన వస్తారని ప్రచారం సాగింది. అయితే అనూహ్యంగా ఒక రోజు ముందుగానే రానున్నట్టు చెబుతున్నారు.బహిరంగ సభ ఏర్పాట్లను డీఆర్వో నరసింహులు,డీపీవో రాంబాబు, డీఎస్పీ అంబికా ప్రసాద్, సీఐ తులసీధర్, ఎంపీడీ

వేమగిరి వద్ద చురుగ్గా ఏర్పాట్లు

వోలు రాజ్‌మనోజ్; డి.శ్రీనివాసరావు, తహసీల్దార్ రమాదేవి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొమ్ముల దత్తు, రూరల్ బీజేపీ ఇన్‌చార్జి ఆకుల శ్రీధర్ తదితరులు పరిశీలించారు.

రేపు కాకినాడకు చంద్రబాబు రాక

కాకినాడ సిటీ, మే 2: టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ఈనెల శనివారం కాకినాడ రానున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు నూజివీడు జంక్షన్‌లో మీటింగ్ ముగించుకుని హెలికాప్టర్‌లో కాకినాడ చేరుకుంటారు. కొద్దిసేపు విరామం తర్వాత కాకినాడ రూరల్ నియోజకవర్గంలో మధ్యాహ్నం రోడ్‌షో నిర్వహిస్తారు. సాయంత్రం 5 గంటలకు కాకినాడ భానుగుడి జంక్షన్ వద్ద బహిరంగ సభలో మాట్లాడతారు. చంద్రబాబు రోడ్‌షో విజయవంతానికి టీడీపీ నేతలు ఏర్పాట్లు చేస్తున్నారు.

తొలి ఓటు పడింది!



రాజమహేంద్రవరంలో హోం ఓటింగ్ పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారిణి మాధవీలత

- ఇంటింటా ఓటేసిన పెద్దలు, దివ్యాంగులు
- 7 నియోజకవర్గాల్లో హోం ఓటింగ్
- 1306 మందికి 1271 మంది ఓటు
- అందుబాటులో లేని 27 మంది
- 8 మంది ఓటర్ల మృతి
- 8న రెండో దఫా హోం ఓటింగ్

రాజమహేంద్రవరం, మే 2 (ఆంధ్రజ్యోతి)/ రాజమహేంద్రవరం సిటీ/ కొవ్వూరు/బిక్కవోలు/ అనపర్తి: జిల్లాలో హోం ఓటింగ్‌కు భలే స్పందన వచ్చింది. మొత్తం 1306 మంది హోం ఓటర్లు ఉండగా ఏకంగా 1271 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. వృద్ధాప్యం, ఇతర కారణాల వల్ల 8 మంది మృతిచెందారు. 27 మంది ఓటు వినియోగించుకోలేదు.వారికి ఈ నెల 8న మరోసారి హోమ్ ఓటింగ్ అవకాశం ఉన్నట్టు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కె.మాధవీలత తెలిపారు. జిల్లాలో ఏడు నియోజకవర్గాల పరిధిలోనూ ఈ విధానం కోసం 400 మంది సిబ్బందితో 69 బృందాలు ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల కమిషన్ గురువారం ఉద యం 8 గంటలకు హోం ఓటింగ్ బృందాలు ఇం టింటికి వెళ్లి 85 సంవత్సరాలు దాటిన వృద్ధులు, పీడబ్ల్యూడీ ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించినట్టు చెప్పారు. ఈ మేరకు హోం ఓటింగ్ బృం దంలో ఇద్దరు పోలింగ్ సిబ్బంది, 1 మైక్రో అబ్జర్వర్, 1 వీడియోగ్రాఫర్, 1 పోలీసు అధికారి సభ్యులుగా (మొత్తం ఐదుగురు సభ్యులు) ఉంటారని తెలిపారు. కొవ్వూరులో పోలీస్ సిబ్బంది సమయానికి రాకపోవడంతో హోం ఓటింగ్ సిబ్బందితో పాటు, సబ్ కలెక్టర్, రిటర్నింగ్ అధికారి సబ్ కలెక్టర్ ఆశుతోష్ శ్రీవాస్తవ, అసిస్టెంట్ కలెక్టర్ యశ్వంత్‌కుమార్, ఏఈఆర్వోలు తహశీల్దార్ కె. మస్తాన్, మునిసిపల్ కమిషనర్ కె.డానియల్ జోసఫ్, ఎన్నికల సిబ్బంది ఆర్డీవో కార్యాలయం ఎదుట ఎదురుచూశారు. పోలీసు సిబ్బంది ఆలస్యంగా 8-30 గంటలకు రావడంతో అరగంట ఆలస్యంగా హోం ఓటింగ్ బృందాలు బయలుదేరాయి. బిక్కవోలు మండలంలో పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేయలేని దివ్యాంగులు, వృద్ధులు 115 మందిని గుర్తించామని తహసీల్దార్ కన్యాకుమారి తెలిపారు. వీరు ఇంటి వద్ద నుంచే ఓటు వినియోగించుకోడానికి ఆరు బృందాలను ఏర్పాటు చేశామన్నారు. అనపర్తి నియోజక వర్గ పరిధిలో 16 బృందాలు హోమ్ ఓటింగ్ ప్రక్రియను నిర్వ హించినట్టు ఆర్వో ఎం.మాధురి తెలిపారు. అనపర్తిలో 408 మందికి 11 మంది మృతి చెందగా ఒకరు కాశీ యాత్రకు వెళ్ల డంతో మిగిలిన 396 మంది ఓటు హక్కు విని యోగించుకున్నట్టు చెప్పారు.



కొవ్వూరులో పోలీస్ సిబ్బంది రాక రోడ్డుపై అధికారుల వెయిటింగ్

హోం ఓట్లు పడ్డాయిలా...

నియోజకవర్గం	ఓటర్లు	దివ్యాంగులు	వృద్ధులు	మృతులు
అనపర్తి	408	219	177	--
రాజానగరం	99	66	31	2
రాజమండ్రి సిటీ	207	59	140	--
రాజమండ్రి రూరల్	107	55	50	
కొవ్వూరు	132	65	64	
నిడదవోలు	275	141	124	5
గోపాలపురం	77	37	40	1

• రాజమహేంద్రవరం సిటీ/ రూరల్ • రాజానగరం • అనపర్తి • కొవ్వూరు • నిడదవోలు • గోపాలపురం

రాజమహేంద్రవరం-కొవ్వూరును జంట నగరాలుగా
అభివృద్ధి చేస్తాం

ఇంటర్వ్యూ



ఇక్కడి ప్రజలకు అన్ని తెలుసు

అనేక మంది సామాన్యులను గెలిపించారు

ఓ సామాన్యుడిగా నన్నూ గెలిపిస్తారు

చారిత్రక నగరంలో శాంతిభద్రతలు నెలకొల్పుతా

ఆంధ్రజ్యోతితో రాజమహేంద్రవరం లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి గిడుగు రుద్రరాజు

ప్రశ్న: మీ ప్రచారం ఎలా ఉంది? ప్రజా స్పందన ఎలా ఉంది?

జ: ప్రచారం ముమ్మరం చేశాం. అనూహ్య ప్రజా స్పందన లభిస్తోంది. గురువారం ద్వారకా తిరుమల వెళ్లాను. ప్రజలు దగ్గరకొచ్చి ఆశీర్వదిస్తున్నారు. ఇండియా కూటమిలో భాగస్వాములైన వామపక్షాలు, ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు ఇప్పటికే ఇక్కడకు వచ్చి కాంగ్రెస్‌కు మద్దతుగా ప్రచారం చేశారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ఇక్కడ రెండు రోజులు పర్యటించారు. తమ నేత షర్మిలారెడ్డితో కలిసి సీపీఎం కార్యదర్శి శ్రీనివాసరావు రోడ్‌షో నిర్వహించారు.

ప్రశ్న: గెలుపు ధీమాలో ఉన్నట్టున్నారు..?

జ: నూటికి నూరుశాతం గెలుపు ధీమా ఉంది. కూటమి అభ్యర్థి స్థానికేతరరాలు. ఇక వైసీపీ అభ్యర్థికి రాజకీయ అవగాహన లేదు. అనుభవం లేదు. నేను విద్యార్థి ఉద్యమాలలోనూ, యువజన ఉద్యమాలలో పాల్గొని రాజకీయాలలోకి వచ్చాను. మెడికల్ అండ్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా జిల్లా ప్రజలకు బాగా దగ్గరయ్యాను. ఎమ్మెల్సీగా అందరితో సత్సంబంధాలు పెంచుకున్నాను. నన్నయ వర్సిటీ, ఎయిర్‌పోర్ట్, గామన్ బ్రిడ్జి ఏర్పాటు ఘనత కాంగ్రెస్‌దే.

ప్రశ్న: కాంగ్రెస్ పట్ల ప్రజల ఆలోచన మారిందనుకుంటున్నారా?

జ: కచ్చితంగా మార్పు వచ్చింది. విభజన కేవలం కాంగ్రెస్ వల్ల కాదు. అన్ని పార్టీల ఆమోదం వల్లే జరిగింది. బీజేపీ ఒక ఓటు రెండు రాష్ట్రాల నినాదం చేసిన సంగతి తెలిసిందే. చారిత్రక రాజమహేంద్రవరంలో బ్లేడ్ బ్యాచ్‌లు, గంజాయి బ్యాచ్‌లు పెరిగిపోయాయి. మహిళలకు రక్షణలేదు. నేను అరాచక శక్తులను అరికడతాను.

ప్రశ్న: ప్రజలను మీరెలా ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు?

జ: రాహుల్‌గాంధీ ప్రధాని కావాలని ప్రజలు కోరుతున్నారు. ఎస్సీ ఎస్టీలకు సబ్-ప్లాన్ ఏర్పాటు చేసింది కాంగ్రెస్. రిజర్వేషన్లు కాపాడుతున్నది కాంగ్రెస్సే. మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్లు ఇచ్చిందీ కాంగ్రెస్సే. ఆహార భద్రత, ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం వంటి విప్ల వాత్మక మార్పులు తెచ్చిందే కాంగ్రెస్. ప్రత్యేక హోదా, పోలవరం, రాజధాని నిర్మాణం, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కాంగ్రెస్ మాత్రమే చేయగలదు.

ప్రశ్న: రాష్ట్రంలో అధికార వైసీపీ పట్ల మీ వైఖరి ఏంటి?

జ: వైసీపీ అరాచకాలను ఎండగడుతున్నాం. ఆర్థిక వ్యవస్థ దెబ్బతింది. అప్పులపాలైంది. కాని వైసీపీ కేంద్రానికి తొత్తుగా ఉంది. ప్రతిపక్షం పొత్తుతో ఉంది. మాకు ఇద్దరూ శత్రువులే.

ప్రశ్న: మీ హామీలు ఏంటి?

జ: అఖండ గోదావరికి ఇరువైపులా ఉన్న చారిత్రక రాజమహేంద్రవరం, కొవ్వూరు పట్టణాలను జంటనగరాలుగా అభివృద్ధి చేస్తే మరింత అభివృద్ధి చెందుతాయి. ఈ ప్రాంతంలో టూరిజం అభివృద్ధి చేయాలనేది నా లక్ష్యం. సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్కు ఒకటి ఏర్పాటు చేయాలి. కడియం నర్సరీలను ఆధారపడి పనిచేసేవారి కోసం మౌలిక సదుపాయాలు కల్పించాలి. రెస్ట్‌రూమ్‌ల వంటి షెల్టర్లు కూడా అవసరం. సరైన మార్కెటింగ్ సదుపాయం ఉండాలి. గోదావరిపై ఇంకా కనెక్టివిటీ పెంచాలి. చారిత్రక కట్టడాలను స్మారక కట్టడాలుగా నిలుపుకోవాలి.

ప్రశ్న: ఇక్కడ ఓటర్లకు ఏం పిలుపు ఇస్తున్నారు?

జ: రాహుల్‌గాంధీ, ఖర్గేలు వండర్‌ఫుల్ మేనిఫెస్టో ప్రకటించారు. రాహుల్‌ను ప్రధానిని చేయడానికి ప్రజలంతా ముందుకు రావాలి. రాజమహేంద్రవరం రాజకీయ చైతన్యానికి కేంద్రం. నేనూ విద్యార్థి యువజన ఉద్యమాలలో భాగస్వామ్యుడయ్యాను. అనేక మందితో పరిచయాలు ఉన్నాయి. (రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)

ఓటు హక్కు వినియోగించుకోవాలి

నిడదవోలు, మే 2: ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, మనలను పరిపాలించే నాయ కులను ఎన్నుకోవడం సామాజిక బాధ్యత అని జిల్లా స్వీప్ నోడల్ అధికార్లు కేఎస్ జ్యోతి, ఎస్.సుభాషిణి అన్నారు. గురువారం నిడదవోలులో దివ్యాంగులతో కలసి స్వీప్ ర్యాలీ నిర్వహించారు. ఐదేళ్లకోసారి ఓటుహక్కు ద్వారా మనల్ని పరిపాలించే పాలకులను ఎన్నుకునే అవకాశం రాజ్యాంగం కల్పించిందన్నారు. ప్రతిఒక్కరూ మే 13న ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు.

ఎన్నికల నిర్వహణకు పటిష్ట బందోబస్తు

» లా అండ్ ఆర్డర్ అడిషనల్ ఎస్పీ అనిల్



సమావేశంలో మాట్లాడుతున్న అడిషనల్ ఎస్పీ అనిల్

కొవ్వూరు, మే 2: సార్వత్రిక ఎన్నికల సందర్భంగా పోలింగ్ సామగ్రి డిస్ట్రిబ్యూషన్ నుంచి పోలింగ్ సమయంలోను, ఈవీఎంలను స్ట్రాంగ్‌రూమ్‌కు తరలించే వరకు పటిష్ట బందోబస్తు నిర్వహించాలని లా అండ్ ఆర్డర్ అడిషనల్ ఎస్పీ అనీల్ అన్నారు. కొవ్వూరు ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో గురువారం సబ్ డివిజనల్ పరిధిలోని పోలీసు సిబ్బందికి పోలింగ్ సమయంలో తీసుకోవలిసిన చర్యలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ బూత్‌కు 100 మీటర్ల లోపు ఎటువంటి రాజకీయపార్టీల జెండాలు, పార్టీ చిహ్నాలతో ప్రచారం చేయరాదన్నారు. పోలింగ్ బూత్‌కు 200 మీటర్ల దూరంలో వాహనాలను నిలుపుదల చేయాలని, 100 మీటర్ల దూరంలో ఓటు వేయడానికి వచ్చే వారిని మాత్రమే అనుమతించాలన్నారు. ఓటర్లను ప్రలోభపెట్టినా, బెదిరించినా చర్యలు తప్పవన్నారు. పోలింగ్ రోజున 144 సెక్షన్ అమలులో ఉంటుందని, ప్రజలు గుమిగూడి ఉండరాదన్నారు. రూట్ ఆఫీసర్లు, స్ట్రైకింగ్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్సు సిబ్బందికి తమకు కేటాయించిన విధులు బాధ్యతగా నిర్వర్తించాలన్నారు. పోలింగ్‌బూత్‌లోకి సెల్‌ఫోన్లు అనుమతించరాదన్నారు. కార్యక్రమంలో కొవ్వూరు డీఎస్పీ కేసీహెచ్ రామారావు, ఎస్‌బీ డీఎస్పీ ప్రభాకరరావు, దిశ డీఎస్పీ ఆదినారాయణ, సబ్ డివిజనల్ పరిధిలోని పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

340 మంది బైండోవర్: డీఎస్పీ రామారావు

కొవ్వూరు సబ్ డివిజన్ పరిధిలో 321 ప్రాంతాల్లో 565 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని డీఎస్పీ కేసీహెచ్ రామారావు తెలిపారు. స్థానిక డీఎస్పీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కొవ్వూరు, నిడదవోలు, గోపాలపురం నియోజకవర్గాల్లో 58 సమస్యాత్మక ప్రాంతాల్లో 139 సమస్యాత్మక పోలింగ్ బూత్‌లు ఉన్నాయన్నారు. కొవ్వూరు నియోజకవర్గంలో 176 బూత్‌లు, గోపాలపురం నియోజకవర్గంలో 184, నిడదవోలు నియోజకవర్గంలో 205 పోలింగ్‌బూత్‌లు ఉన్నాయన్నారు. కొవ్వూరులో 21ప్రాంతాల్లో 41 బూత్‌లు, గోపాలపురంలో 18 ప్రాంతాల్లో 50 బూత్‌లు, నిడదవోలులో 19 ప్రాంతాల్లో 50 సమస్యాత్మక పోలింగ్‌బూత్‌లను గుర్తించామన్నారు. ప్రతి మండలానికి 1 స్ట్రైకింగ్ ఫోర్సు, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్సు ఏర్పాటుచేశామన్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కోడ్ ఉల్లంఘించిన వారిపై 6 కేసులు నమోదు చేశామన్నారు. కొవ్వూరు, నల్లజర్ల, దేవరపల్లి, నిడదవోలులో ఒక్కొక్కటి, గోపాలపురంలో 2 కేసులు నమోదు చేశామన్నారు. సబ్ డివిజన్ పరిధిలో 340 మందిని బైండోవర్ చేశామన్నారు. కొవ్వూరు రోడ్డు కం రైలు బ్రిడ్జి వద్ద-1, గోపాలపురంలో వీరవల్లి టోల్‌గేట్ వద్ద-1, జగన్నాథపురంలో-1, నిడదవోలులో పెరవలి-1, పాలంగి వద్ద-1 చెక్‌పోస్టు ఏర్పాటుచేసి వాహన తనిఖీలు చేపట్టామన్నారు. గోపాలపురంలో రూ.2.48,69000, నిడదవోలులో రూ.9.65 లక్షలు స్వాధీనం చేసుకున్నామని డీఎస్పీ తెలిపారు.

వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవాలకు పందిరి రాట

పెరవలి, మే 2: అన్నవరప్పాడులో అలివేలు మంగ, పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవాలు ఈ నెల 19నుంచి 23వరకు వైభవంగా జరుగుతాయని ఆలయ కార్యనిర్వహణాధికారి రాధాకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆలయం వద్ద పందిరి రాట వేసేందుకు పూజలు నిర్వహించారు. ఉత్సవాలు జరిగే అన్ని రోజులు భక్తులకు మజ్జిగ, మంచినీటి సరఫరా, అన్నసమారాధన ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు.

ఎమ్మెల్యే అభ్యర్థి మద్దిపాటికి అపూర్వ స్వాగతం



నల్లజర్ల, మే 2: జనసేన-టీడీపీ-బీజేపీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మద్దిపాటి వెంకట్రాజుకు ఎంపీ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరికి నియోజక వర్గంలో అపూర్వ స్వాగతాలు, అడుగడుగున హారతులతో కూడిన నీరాజనలు పట్టారు. వారిద్దరూ ద్వారకాతిరుమల మండలం నుంచి నల్లజర్ల మండలంలో ఘంటావారిగూడెం, దూబచర్ల, పుల్లలపాడు, ముసుళ్లకుంట, నల్లజర్ల, జగన్నాథపురం, తిమ్మన్నపాలెం, చీపురుగూడెం, కవులూరు, పోతవరం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళలు సైతం రోడ్లపైకి వచ్చి కూటమి అభ్యర్థులకు మద్దతు తెలిపారు. ప్రతి గ్రామంలో పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి, తీన్‌మార్ డప్పులతో, ఆనందోత్సహాల మధ్య ర్యాలీని సాగించారు. నల్లజర్లలో జడ్పీ మాజీ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు ఇంటికి వెళ్లి అల్పాహారం చేశారు.

ఘనంగా జమ్ముల సతీష్ పుట్టినరోజు వేడుకలు



అభిమానులు ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేస్తున్న జమ్ముల సతీష్

నల్లజర్ల, మే 2: మాజీ ఎంపీపీ జమ్ముల సతీష్ పుట్టిన రోజు వేడుకలు అనంతపల్లిలో ఘనంగా జరిగాయి. గురువారం సాయంత్రం స్థానిక అంబేడ్కర్ కాలనీలో ఆయన అభిమానులు ఏర్పాటు చేసిన కేక్‌ను సతీష్ కట్ చేశారు. అనంతరం ఆయనను అభిమానులు సత్కరించి భారీ ర్యాలీగా గ్రామంలో తిరిగారు.

జనసేనలో చేరికలు



ఉండ్రాజవరం, మే 2: జనసేన నియోజవర్గ సమన్వయకర్త భోగవల్లి ప్రసాద్ సమక్షంలో మండలంలోని పాలంగి గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త రాంపల్లి దివాకర్, పసలపూడి గ్రామానికి చెందిన బలుసు పద్మనాభం గురువారం జనసేన పార్టీలో చేరారు. వారికి కండువాలను వేసి పార్టీలోకి ఆహ్వానించినట్టు ప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో కె.సావరం సర్పంచ్ నార్ని రామకృష్ణ, పొప్పొప్పు నాగేశ్వరరావు, మారిశెట్టి మురళి, వసంతవాడ ఫణీంద్ర, గడుగొయ్యల ఫణి పాల్గొన్నారు.

కూటమి మేనిఫెస్టోతో రాష్ట్రానికి మేలు

» టీడీపీ సీనియర్ నాయకుడు పెండ్యాల అచ్చిబాబు



కొవ్వూరు, మే 2: కూటమి మేనిఫెస్టోతో రాష్ట్ర ప్రజలకు మేలు జరుగుతుందని టీడీపీ సీనియర్ నాయకుడు పెండ్యాల అచ్చి బాబు అన్నారు. కొవ్వూరులోని 1,6,15 వార్డుల్లో ద్విసభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణారావు, జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అచ్చిబాబు మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక వైసీపీ ప్రభుత్వాన్ని ఈ సార్వత్రిక ఎన్నికల్లో ఇంటికి సాగనంపాలన్నా రు. ఎమ్మెల్యే అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావుకు సైకిల్ గుర్తుపై, ఎంపీ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరికి కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. 13,17,18 వార్డుల్లో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ జొన్నలగడ్డ రాధారాణి ఇంటింటికీ వెళ్లి మహిళలకు కుంకుమ బొట్టుపెట్టి కూటమికి పట్టం కట్టాలని ప్రచారం చేశారు. కార్యక్రమంలో పొట్రు తులసీ ధనలక్ష్మి, గద్దె రేణుక, బర్ల శ్రీని వాస్, కె.నవ్య, నాగల్ల విజయలక్ష్మి పాల్గొన్నారు.

తాళ్లపూడి: మండలంలోని పైడిమెట్ట గ్రామంలో మాజీ ఎంపీపీ కొప్పాక కోట్నీస్ ఆధ్వర్యంలో ముప్పిడి వెంకటేశ్వరరావు సతీమణి సుజాత టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలతో ప్రచారం నిర్వహించారు. కూటమి మేనిఫెస్టోలోని పథ కాలు వివరించారు. కార్యక్రమంలో నాయుడు హనుమంత రావు, ఎన్.పోసియ్య తదితరులు పాల్గొన్నారు.

చాగల్లు: చాగల్లులో శివాలయం వీధిలో ఇంటింటికీ వెళ్లి తెలుగు మహిళలు బొట్టు పెట్టి ఓట్లు అభ్యర్థించారు. బాబు షూరిటీ-భవిష్యత్‌కు గ్యారంటీ కరపత్రాలను పంచుతూ మన బతుకులు బాగుపడాలంటే బాబును మళ్లీ రప్పిద్దాం అంటూ ప్రచారం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు ఆళ్ల ఇందిరారాణి, జొన్నకూటి వెంకాయమ్మ,ఊబా దుర్గ, తెలుగు మహిళలు కేతా స్వర్ణలత, ఎం.మృదుల, వేంద్ర విజయలక్ష్మి, కోడూరి వాణి, ఆళ్ల త్రిపురసుందరి, జుజ్జువరపు పద్మ పాల్గొన్నారు.

పెరవలి: మండలంలోని పలు గ్రామాల్లో కూటమి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేస్తున్నారు.జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంచుతూ ఎమ్మెల్యే అభ్యర్థి కందుల దుర్గేష్‌కు గాజు గ్లాస్ గుర్తుపై,ఎంపీ అభ్యర్థి పురందేశ్వరికి కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని పేర్కొంటున్నారు.నడిపల్లిలో చిట్టూరి వెంకట నారాయణ,కానూరులో వాకలపూడి వీర్రాజు, కానూరు అగ్రహారంలో హనుమంతు సుబ్రహ్మణ్యం, తీపర్రులో కంటిపూడి సూర్యనారాయణ, ప్ర త్తిపాటి ప్రసాద్‌కుమార్,పెరవలిలో బొడ్డు రామాంజనేయులు, సలాది కృష్ణమూర్తి,పిప్పర రవి, కొత్తపల్లిలో అబ్బిశెట్టి సత్తిరాజు, బం డారు సాయిబాబా, నల్లాకులవారిపాలెంలో నల్లాకుల వెంకటేశ్వరరావు, ఖండవల్లిలో అతికాల శ్రీను, భూపతిరాజు రవి వర్మ ప్రచారాలు చేస్తున్నారు.

'కాంగ్రెస్‌తోనే రాష్ట్రాభివృద్ధి'

గోపాలపురం, మే 2: కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సోడదాసి మార్టిన్ లూథర్ అన్నారు. గురువారం మండలంలోని కరిచర్లగూడెం, సంజీవపురం పంచాయతీలోని రేగులగుంట, నందిగూడెం, బుచ్చం పేట, కారంగూడెం గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను ముద్రించిన కరపత్రాలను పంచుతూ ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే దేశంలోనూ, రాష్ట్రంలోనూ ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టాలన్నారు. రాష్ట్ర విభజన హామీలు, ప్రత్యేక హోదా కాంగ్రెస్ పార్టీనే ఇస్తుందన్నారు.

తాళ్లపూడి: మండలంలోని తాళ్లపూడి, గజ్జరం గ్రామాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరిగెల అరుణ కుమారి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం, రాజశేఖర రెడ్డి సుపరిపాలన కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తేనే సాధ్యమవుతాయన్నారు. పార్టీ మేనిఫెస్టోను వివరిస్తూ కరపత్రాలను అందిస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. అప్పట్లో కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన జాతీయ ఉపాధి హామీ పథకంలో అభివృద్ధి పనులు నేటికీ గ్రామాల్లో కనపడుతున్నాయన్నారు.

సైకో జగన్ పాలనను ముగించాలి

» టీడీపీ-జనసేన-బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ముప్పిడి » అన్నదేవరపేటలో భవిష్యత్ గ్యారెంటీ



అన్నదేవరపేటలో ఎన్నికల ప్రచారంలో ముప్పిడి వెంకటేశ్వరరావు

తాళ్లపూడి, మే 2: ఒక్కసారి ఓటడిగి రాష్ట్రాన్ని అతలాకుతలం చేసిన సైకో జగన్ పాలనను ముగించాలని, సంక్షేమం, అభివృద్ధి కలిసి ప్రజలకు మేలు కలిగే కూటమి అభ్యర్థులకు ఓటు వేయాలని టీడీపీ-జనసేన-బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం ఆయన మండలంలోని అన్నదేవరపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి బాబు ష్యూరిటీ-భవిష్యత్ గ్యారెంటీ, సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా పలువురు వార్డు మెంబర్లు, యువకులు టీడీపీలో చేరారు. వారికి ముప్పిడి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం స్థానిక టీడీపీ సీనియర్ నాయకుడు అల్లూరి విక్రమాదిత్య నివాసం వద్ద నుంచి భారీ బైక్ ర్యాలీగా బయలుదేరి గ్రామంలోని ప్రజలను కలిసి ఓట్లు అభ్యర్థించారు. అసెంబ్లీ అభ్యర్థినైన తనకు సైకిల్ గుర్తుపై, ఎంపీ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరికి కమలం గుర్తుపై ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో కోఠారు వెంకట్రావు, కాకర్ల సత్యేంద్ర, గణపతి, భరత్, షైనం గంగరాజు, కొఠరు జగపతి, ఇంజరపు అబ్బులు, చెవ్వూరి బంగార్రాజు, మేన్ని సత్తిబాబు, ఎలుగుబంటి రామకృష్ణ పాల్గొన్నారు.



టీడీపీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న ముప్పిడి

కూటమి మేనిఫెస్టోలో అన్ని వర్గాలకు పెద్దపీట

● టీడీపీ-జనసేన-బీజేపీ నిడదవోలు అభ్యర్థి దుర్గేష్



బసివిరెడ్డిపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కందుల దుర్గేష్

నిడదవోలు, మే 2: వైసీపీ ప్రకటించిన మేనిఫెస్టోలో పస లేదని, అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి పెద్దపీట వేసే మేనిఫెస్టో కూటమిదేనని జనసేన-టీడీపీ-బీజేపీ నియోజకవర్గ ఎమ్మెల్యే కందుల దుర్గేష్ అన్నారు. గురువారం నిడదవోలు బసివిరెడ్డిపేటలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్లుగా బసివిరెడ్డిపేటలో విద్య, వైద్యానికి ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సమస్యలను పరిష్కరిస్తామన్నారు. వైసీపీ ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలేసిందన్నారు. తనకు గాజు గ్లాసు గుర్తుపైనా ఎంపీ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరికి కమలం గుర్తుపైనా ఓటు వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో కొమ్మిన వెంకటేశ్వరరావు, తిరుపతి సత్యనారాయణ, భూపతి వెంకట్, భూపతి శ్రీఆంజనేయ, యడ్ల నూకరత్నం, రంగా రమేష్, వై.అజయ్‌బాబు, నీలం రామారావు పాల్గొన్నారు.

జనం కోసమే జనసేన : జానీ మాస్టర్



జానీ మాస్టర్‌కు హారతులిస్తున్న మహిళలు

ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికే పవన్‌కల్యాణ్ జనసేన పార్టీని స్థాపించారని డాన్స్ మాస్టర్ జానీ అన్నారు. మండలంలోని శెట్టిపేట, తాళ్లపాలెం, శింగవరం గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన రాష్ట్ర భవిష్యత్తు కోసమే టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిగా ఏర్పడ్డాయన్నారు. కూటమి అభ్యర్థులను గెలిపించాలన్నారు. జానీ మాస్టర్ ప్రచారానికి విశేష స్పందన లభించింది.

కూటమి ప్రభుత్వంతోనే ప్రజారంజక పాలన

ఉండ్రాజవరం, మే 2: రాష్ట్రంలో ప్రజారంజక పాలన కూటమి ప్రభుత్వం ద్వారానే సాధ్యమవుతుందని టీడీపీ-జనసేన-బీజేపీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కందుల దుర్గేష్ అన్నారు. గురువారం మండలంలోని చిలకపాడు, సత్యవాడ, కాల్దరి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీయే కూటమిని ప్రజలు ఆదరిస్తున్నారన్నారు. మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు మాట్లాడుతూ ప్రజలు రాష్ట్రంలో చంద్రబాబు పాలన కోరుకుంటున్నారన్నారు. ఉమ్మడి మేనిఫెస్టో వల్ల అన్ని వర్గాల వారికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. ప్రచారంలో మహిళలు హారతులతో స్వాగతం పలికారు. టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు ఉత్సాహంతో ప్రచారంలో ముందంజలో ఉన్నారు. కార్యక్రమంలో నాయకులు భోగవల్లి ప్రసాద్, కేవీ సుబ్బారావు, సింహాద్రి రామకృష్ణ, ఈర్పిన సత్యానారాయణ, బాలాజీ పాల్గొన్నారు.

దేవరపల్లి: దేవరపల్లిలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మద్దిపాటి వెంకట్రాజు, ఎంపీ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరిని గెలిపించాలంటూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఉమ్మడి మ్యానిఫెస్టోను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. దేవరపల్లి, కొత్తగూడెం గ్రామాల్లో గురువారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సుంకర దుర్గారావు, గన్నమని హరికృష్ణ, గద్దే సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వరరావు, రాంబాబు, యాగంటి శ్రీనివాస్, కరుటూరి శ్రీనివాస్, అనిశెట్టి గంగరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

20 లీటర్ల సారాతో మహిళ అరెస్టు

దేవరపల్లి, మే 2 దేవరపల్లి ఎస్ఈబీ స్టేషన్ పరిధిలో గురువారం జరిగిన దాడుల్లో మండల కేంద్రమైన దేవరపల్లిలో 20 లీటర్ల సారాతో మహిళను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్టు సీఐ కేవీ స్వామి తెలిపారు. దాడుల్లో ఎస్ఐ సుధీర్, సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే రాష్ట్రాభివృద్ధి

రాజమహేంద్రవరం ఎంపీ అభ్యర్థి గిడుగు రుద్రరాజు

ద్వారకాతిరుమలలో ఎన్నికల ప్రచారం



ద్వారకాతిరుమలలో ప్రచారం చేస్తున్న గిడుగు రుద్రరాజు

రాజమహేంద్రవరం సిటీ, మే 2: ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధించాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ఆ పార్టీ రాజమహేంద్రవరం ఎంపీ అభ్యర్థి గిడుగు రుద్రరాజు అన్నారు. గురువారం ఆయన జిల్లాలోని ద్వారకా తిరుమల (చిన్నతిరుపతి)లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత కలియుగ దైవం వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి మార్టిన్ లూథర్‌తో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా రైతులను, మహిళలను, ఉద్యోగులను, కార్మికులను, కూలీలను స్వయంగా కలిసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేయనున్న 9 గ్యారెంటీల కరపత్రాలను వారికి అందించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని వివరించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీలు నెరవేర్చాలంటే కాంగ్రెస్ అధికారంలోకి తీసుకురావాలన్నారు. అలాగే రాజమహేంద్రవరంలో కూడా రుద్రరాజు, సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి బోడా వెంకట్ ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రూరల్‌లో కాంగ్రెస్ అభ్యర్థి బాలేపల్లి మురళీధరరావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

Format C-1

Declaration about criminal cases

(As pr the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation * Ors. Vs. Union of India & Anr.)

Name and address of Candidate: ** Daggubati Purandheshwari, Wife of Dr. Daggubati Venkateswara Rao, D.No.85-37-5, Besides S.V. Function Hall, J.N. Road, Rajahmundry

Name of political party: **Bharatiya Janatha Party**

Independent candidates should write "Independent" here)

Name of Election: House of the People (Lok Sabha)

Name of Constituency: 8-Rajahmundry Parliamentary Constituency

I, **Daggubati Purandheshwari** (Name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

Sl No	Name of the Court	Case No. and dated	Status of case No.(s)	Section (s) of Acts concerned and brief description of offence (s)
1.	I Additional Judicial First Class Magistrate, Nellore	Cr.No 266/2021 of Kavali Rural Police station Dt. 21.11.2021	Under investigation	U/s 241, 143, 269, 271,188, 290 R/w. Sec.149 IPC of Kavali Rural Police station It is alleged that on 21.11.2021 at Siripuram Village Smt. Daggubati Purandheshwari along with others obstructed people and caused nuisance and violated the orders of Hon'ble High Court of Andhra Pradesh while S.I. Kavali Rural is discharging his duties.

(B) Details about cases of conviction for Criminal offences:- Nil

Sl No.	Name of Court & date (s) oforder (s)	Description of offence (s) & punishment imposed	**Maximum Punishment Imposed**
	Not applicable	Not applicable	Not applicable

In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

Sd/ Daggubati Purandheshwari